
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 26, డిసెంబర్ 2025 16 పేజీలు




# ఖద్దర్ ఆదేశాలు.. ఖాకీల పరేషాన్

2 లో..

అధికార పార్టీ నేతల వత్తిళ్లతో కొందరు పోలీసు అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ధనాపేక్షతో మరికొందరు అధికారులు ఇబ్బందులను కోరిమరీ తెచ్చుకుంటున్నారు. కేసుల పంచాయతీ పక్కన పెట్టి కాసులకోసం కొందరు పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. వత్తిడి కారణంగా అక్రమ కేసులు బనాయిస్తూ మనుసు చంపుకుని డ్యూటీ చేస్తున్నారు. ప్రజా ప్రతినిధుల ఉత్సాహం పోలీసుల నిస్సహాయత మొత్తానికి సామాన్య ప్రజలు స్టేషన్ మెట్లు ఎక్కాలంటేనే భయపడే పరిస్థితులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని బలపడడానికి తీసుకు వచ్చిన ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ పేరుకోసం చెప్పుకోడానికేనా అనేలా తయారు చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొందరి అధికారుల తీరు పోలీస్ శాఖ అప్రతిష్ట పాలవుతుందనే అపవాదు మూట కట్టుకుంటున్నారు.

వరంగల్ క్రైం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

- పోస్టింగులకు ఎమ్మెల్యేల లెటరే కారణమా..
- పోలీసులపై పెరుగుతున్న రాజకీయ వత్తిడి..
- తప్పనిసరి పరిస్థితుల్లో తప్పని అక్రమ కేసులు..
- ఇదే అనుగుణంగా చేసుకుంటున్న మరికొందరు అధికారులు..
- నకిలీ కేసులతో నలుగుతున్న సామాన్యులు
- ఉన్నతధికారుల సస్పెన్షన్లతో బయట పడుతున్న నిజాలు
- ముందస్తుగా హెచ్చరించిన వార్త కథనం

### ఎమ్మెల్యే లెటర్..

పోలీస్ స్టేషన్లో ఎస్.హెచ్.ఓ గా నియామక పత్రం కావాలంటే స్థానిక ఎమ్మెల్యే రిఫరెన్స్ లెటర్ తప్పనిసరి కావడమే పోలీస్ శాఖలో నగర ప్రజల్లో ఇముడని అంశంగా మారింది. ఎమ్మెల్యే లెటర్ సాకుతో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీ ఎమ్మెల్యే, నాయకులదే ఠాణాల్లో ఇష్టారాజ్యం నడుస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వంకతో పోలీసుల అధికారాలకు అడ్డుకట్టుగా మారుతుందని వాదనలు ఉన్నాయి. ప్రతిపక్షాల నేతలపై స్వపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. మనసు చంపుకొని మానసికంగా ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు లేకపోలేదు. ఎస్.హెచ్.ఓ పోస్టింగుకు



16వ పేజీలో...

# నెరవేరిన దశాబ్దాల కల

- -బెగులూరు-గోదావరి రహదారికి రూ.2.50కోట్లు మంజూరు..
- -నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు..
- -కట్కం అశోక్, ఆకుల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

మహదేవపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త

గోదావరి రహదారికి భారీగా నిధులు మంజూరు చేసిన ఐటి మినిస్టర్ శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలను బెగులూరు గ్రామస్థులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా



# స్పీడ్ పెంచాలి

- మహా జాతర అభివృద్ధి పనులను వేగంగా చేయాలి
- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- జంపన్న వాగు వద్ద ఉన్న స్నాన ఘట్టాలు పరిశుభ్రంగా ఉంచాలి
- మంత్రి సీతక్క

2 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త : నిర్ణీత సమయంలో మేడారం మహా జాతర అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు.గురువారం మేడారంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, పార్కింగ్ స్థలాలను,బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న పనులను,విఐపి,వివిఐపి రోడ్లను శ్రీరామ్ సాగర్ చెరువు,రోడ్ల విస్తరణ ను, జంపన్న వాగు దగ్గర ఉన్న స్నాన ఘట్టాలను మంత్రి సీతక్క క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మంత్రి సీతక్క మేడారంలోని ఐటిడిఏ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

### జంపన్న వాగులో స్నాన ఘట్టాలు పరిశుభ్రంగా ఉంచాలి

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జంపన్న వాగు పరిసరాలలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న సందర్భంలో స్నాన ఘట్టాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చూసుకోవాలని,కొంగలమడుగు ఏరియా నుండి జంపన్న వాగు వరకు రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్ల విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు

## ఖద్దర్ ఆదేశాలు.. ఖాకీల పరేషాన్

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే లెటర్ ప్రామాణికాన్ని తొలగించాలని డిమాండ్ నగర వాసుల్లో పోలీస్ శాఖలో బలంగా వినిపిస్తుంది.

**కావాలనే కొందరు..**

ఎస్.హెచ్.ఓ పోస్టింగుకు కొందరు అధికారులు ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకొని మాటో మూటో ఒప్పందంతో పోస్టింగులు తెచ్చుకుంటున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారుల తీరు అక్రమ సక్రమ కేసులతో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యే లెటర్ అదునుగా ఎమ్మెల్యేతో పాటు అనుచరగణం ఠాణాలపై పెత్తనం చెలాయిస్తున్నారు. ఎమ్మెల్యే కావాలనే ఒత్తిడి తీసుకొచ్చి అక్రమ కేసులు పెట్టి పై చేయి సాధించుకుంటున్నారు. ఈ కారణంగా అక్రమ కేసుల్లో బలైన అధికారులు కొందరైతే అక్రమార్జన కోసం ఇరుక్కుని సస్పెండ్ అయిన అధికారులు మరికొందరు ఉన్నారు. ఇలాంటి అధికారుల తీరుతో మొత్తం పోలీస్ శాఖలో ప్రజలు నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని సామాజిక వాదులు ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**డిజిపి సీరియస్..**

కేసులు చేదించి సామాన్యులకు న్యాయం చేయాలని ఉన్నత అధికారులు ఆదేశిస్తుంటే కొందరు కాసుల కోసం వెంపర్లాడుతున్నారు. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ అక్రమ వసూల్లకు పాల్పడుతున్నారు. రాష్ట్ర డిజిపి ఇటీవల ఓ ఏసీపి సీఐ ఎస్ఐలను సస్పెండ్ చేయడం పోలీస్ శాఖనే కుదిపేసింది. స్వయంగా డీజీపీ అక్రమ కేసులపై సంపాదనపై ప్రకటన విడుదల చేయడం రాష్ట్రస్థాయిలో చర్చ నీయాంశంగా మారింది. రాష్ట్ర పోలీస్ బాస్ హెచ్చరించడం పోలీస్ శాఖలో ఏ స్థాయిలో అవినీతి అక్రమ కేసులు జరుగుతున్నాయో తెలుస్తోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఎమ్మెల్యే లెటర్ ప్రామాణికాన్ని తొలగించాలని, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేధావులు సామాజిక వాదులు సీనియర్ పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

# స్పీడ్ పెంచాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమ్మక్క సారలమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులలో ఇంకా వేగం పెంచాలని, లేబర్ ను అదనంగా తెప్పించి షిఫ్ట్ ల వారిగా 24 గంటలు అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను, గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు గుత్తేదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

**27న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన**

కోరుట్ల, ప్రభాతవార్త :

రెండేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు నూతన అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 లోపభూయిష్టంగా ఉందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజు గౌడ్ అన్నారు. కోరుట్లలో గురువారం వారు మీడియా సమావేశం మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందన్నారు. తెలంగాణ కోసమేతెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో పని చేసి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చుకునేందుకు అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ కార్డ్



లు సాధించారన్నారు. డెస్క్ జర్నలిస్టులను గుర్తించి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని అన్నారు. మీడియా అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడి సీఎం గా కేసీఆర్ తీసుకొచ్చిన జీ.ఓ 239 ప్రకారం నాటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం ఇలాంటి జీవో వచ్చి ఉంటుంద ని తాము భావిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను పునః పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు అందేలా జీఓ సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ జన్మదిన వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ భీమారం మండల యువజన విభాగం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి తుల ఉమ చేసిన ప్రజాసేవలను ప్రశంసించారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా పార్టీకి మరింత సేవలందించాలని ఆకాంక్షి ంచారు. మండల నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నెగూడెం గ్రామంలో భక్తిశ్రద్ధలతో సామూహిక అయ్యప్ప పడిపూజ

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో అయ్యప్ప స్వామి సామూహిక పడిపూజ భక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పల్లగుట్టపై అయ్యప్ప ఆలయం నిర్మాణంలో ఉండడంతో గత ఐదు సంవత్సరాలుగా పల్లగుట్ట పై ఈ పూజను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములు 41 రోజుల పాటు కఠిన నియమ నిష్టలతో దీక్షలు చేపడుతూ మణికంఠుడిని ఆరాధిస్తున్నారు. దీక్షల్లో భాగంగా కటిక నేలపై పడుకోవడం, చల్లని నీటితో స్నానం చేయడం, పాదరక్షలు ధరించకపోవడం, నల్లని దుస్తులను మాత్రమే ధరించడం, ఏకభుక్తం వంటి నియమాలను భక్తి శ్రద్ధలతో పాటిస్తున్నారు. గ్రామం లోని దీక్ష స్వాములు ఇంటి వద్ద లేదా సమూహంగా పూజలు నిర్వహించడం అందరికీ సాధ్యంకాకపోవడంతో అయ్యప్ప దీక్షాధారులు అందరు ఒకచోట చేరి సామూహిక పడిపూజ నిర్వహిస్తుంటారు. గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పరిసర గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప దీక్షాదారులు, భక్తులు పాల్గొన్నారు.





## శివాలయానికి రూ. 5 లక్షల విరాళం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి అయ్యప్ప దీక్షాపరులు, అయ్యప్ప దేవాలయ ప్రచార కార్యదర్శి చలిగంటి వినోద్ కుమార్పావని దంపతులు వారి మాతృశ్రీ చలిగంటి రత్నస్వర్గీయ వెంకటి జ్ఞాపకార్థం ..రూ.5 లక్షల 11వేల 116 లు విరాళం ప్రకటించి, 10 వేలు నగదు అందజేశారు. శివాలయ నిర్మాణంలో మీరు తమవంతు సహకారం అందించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాము. ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నిర్వహణ కమిటీ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలు

కథలాపూర్ ప్రభాతవార్త

కథలాపూర్ మండల కేంద్రం లోగురువారం మండల బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ప్రధానమంత్రి,



భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వాజపేయి జనసంఘ్ కార్యకర్తగా, స్వయంసేవకునిగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా, ప్రధానిగా దేశానికి, బీజేపీ కి చేసిన సేవలను కొనియాడారు. 1942లో భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకెళ్లారన్నారు. ఆనాడు నెహ్రూ పార్లమెంటులో వాజపేయి వాగ్ధాటిని చూసి ముగ్ధుడై భావి భారత ప్రధాని అవుతాడని జోస్యం చెప్పారన్నారు. 1980లో అద్వానీతో కలిసి క్రమశిక్షణ గల సిద్ధాంతాలతో భారతీయ జనతా పార్టీని స్థాపించారన్నారు. ప్రధానిగా దేశీయ ఆర్థిక, రక్షణ రంగాల్లో మౌలిక సంస్కరణలు చేపట్టారని, అందుకే ఆయన జన్మదినం సందర్భంగా సుపరిపాలన దినోత్సవంగా జరుపుతున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను యువత, నాయకులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ ,సర్పంచ్ మల్యాల రమేష్, బద్ది సత్యం, కాసోజి ప్రతాప్ ,గాంధారి శ్రీనివాస్, కథలాపూర్ మహేష్, దండిక లింగం, మహేష్, శాంతారాం, ప్రసాద్, సునీల్, అనిల్, ప్రసాద్, కిషోర్, సాయి, శేఖర్, వినోద్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన రాంబాబు



రఘునాథపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

రఘునాథపల్లి మండలం లోని ఖిలాషాపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీడికంటి రాజుకుమార్ తల్లి జీడికంటి చంద్రమ్మ అనారోగ్యంతో గురువారం మృతిచెందగా విషయం తెలుసుకున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ లీశి మేకల వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, పేర్నిరవి, గుగులోత్ కొముఠెల్లి, మాజీ సర్పంచ్లు ముప్పిడి శ్రీధర్, దొంగ అంజిరెడ్డి, అల్లిబిల్లి నర్సయ్య, కార్యదర్శి అంగిరేకుల సారయ్య, సీనియర్ నాయకులు బండమిది కుమార్ మస్సి చంద్రమోళి, శాగ దేవరాజ్, రంగు మురళి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ హరీష్. చీటకోయిల, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగు. రామకృష్ణ, యూత్ నాయకులు రంగు సంతోష్ గౌడ్, రాజు, సతీష్, కుమార్, నర్సింగం,కార్తీక్, శ్రీను, అల్లెపు రాములు, కుమార్, ఉపేందర్, నర్సయ్య, ఏలీయా తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం

తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

గొల్లగూడెం గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చర్చిలో సర్పంచ్ కోడూరి ఉమాదేవిని సన్మానించారు. సర్పంచ్ క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరి వీరకృష్ణ, తోటపల్లి నాగలక్ష్మి, కోడూరి దుర్గారావు, బొగ్గుల కృష్ణకుమారి, ఇలాసాగరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంలో టీడిపి ఓట్లే కీలకం

### సన్మాన సభలో తల్లాడ సర్పంచ్ నాగేశ్వరరావు స్పష్టం

తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



పంచాయితీ ఎన్నికల్లో తల్లాడ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంలో టిడిపి పాత్రే కీలకమని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. గురువారం టిడిపి నాయకులు కొమ్మినేని రామయ్య కుటుంబ సభ్యులు తల్లాడ పాలకవర్గానికి అన్నారుగూడెం, అంజనాపురం, మద్దునూరు గ్రామాల్లో టిడిపి నుండి విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో టిడిపి ఉన్న చోట బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వడం ద్వారానే మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారని, భవిష్యత్తులో కూడా టీడిపి, బీఆర్ఎస్ పార్టీలు అన్నదమ్ముల బంధంలా కృషి చేసి ఎలాంటి ద్వేషజాలకు వెళ్ళకుండా రాబోయే ఎన్నికల్లో కూడా మంచి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వడం ద్వారా అభివృద్ధిలో కీలకంగా మారాలని కోరారు. తల్లాడ మేజర్ పంచాయితీ విషయంలో టిడిపి పూర్తి సహకారం వల్లే గెలవడం జరిగిందని, ఓటర్ల ఆలోచన మేరకు గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని వార్డు సభ్యులు కూడా పూర్తి సహకారం అందించాలని, తనను సన్మానించిన కొమ్మినేని రామయ్య కుటుంబానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం సర్పంచ్ కేతినేని చలపతిరావు, తల్లాడ, అన్నారుగూడెం ఉప సర్పంచ్‌లు, కర్నాటి లక్ష్మారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, దూపాటి భద్రరాజు, కూచిపూడి వెంకటేశ్వర్లు, సరికొండ శ్రీనివాసరాజు, మొక్కా కృష్ణార్జున్, రావూరి రవిప్రసాద్, కొమ్మినేని రాము, నారపోగు ప్రసాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చిల్లో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు



తరిగొప్పుల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

:తరిగొప్పుల మండలం లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట తల్లి సంఘం లో ఉదయం 11గంటల నుండి 3 గంటల వరకు నిర్వహించిన ప్రార్ధనలలో క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కరుణామయుడు యేసుక్రీస్తు ను కొలుస్తూ దైవ గీతాలు, కీర్తనాలు అందరిని అలరించాయి. ఈ సందర్బంగా సంఘ కాపరి రెవ. శామ్యూల్ కరుణాకర్ హితవు పలుకుతూ లోక రక్షకుడైన యేసు క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, దయ యందు అందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని,యేసు జన్మదిన విశిష్టతను తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో దామెర థామస్, కాత అజయ్ కుమార్, చింతల ప్రవీణ్ కుమార్, ముఖ్య అతిథిగా రెవ.డా.కె.యం.జాన్, సంజీవ, దయాకర్,కుమార్,జయరాజు, సుధాకర్,మహేందర్, మైకేల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి



బచ్చన్నపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :

మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని పోచన్నపేట సర్పంచ్ ఫీరోజ్ తెలిపారు. గురువారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో సర్పంచ్ ఫీరోజ్ తో పశువైద్యాదికారి నజిరుద్దిన్ కలిసి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిదే మల్లేష్, తుప్పితి నర్సింహులు, చంద్రయ్య, బిక్షపతి, బాలరాజు, సత్తయ్య, కిష్టయ్య, కరుణాకర్, నాగయ్య, సిద్దులు పశువైద్య సిబ్బంది మల్లేషం పాల్గొన్నారు.

## కట్కూర్ జిపిఓ బోయిని నర్సయ్య మృతి

బచ్చన్నపేట, డిసెంబర్25 ప్రభాతవార్త:



బచ్చన్నపేట రెవెన్యూ శాఖలో కట్కూర్ జిపిఓగా విధులు నిర్వహిస్తున్న బోయిని నరసయ్య గుండెపోటుతో మరణించారు. జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం చీటూరు గ్రామానికి చెందిన బోయిని నరసయ్య వృత్తిరీత్యా బచ్చన్నపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో కట్కూరు గ్రామం గ్రామ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు ప్రశాంత్, కూతురు ఉన్నారు. బోయిని నరసయ్య మరణం పట్ల బచ్చన్నపేట తహసిల్దార్ రామానుజ చారి, రెవెన్యూ శాఖ సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లు రవి అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తూ రూ.10,000/ బొల్లు రవి కుమారులు బొల్లు రాకేష్, బొల్లు మహేష్‌లకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిక్కాజిపల్లి సర్పంచ్ బండారి రమేష్‌తో పాటు బండారి ప్రకాశ్, చిలకలపల్లి రాజయ్య, బొల్లు సంపత్, మండల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన... కోడి గుడ్ల ధరలు..!

రఘునాథపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



కోడి గుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి..... కొద్ది నెలల క్రితం బహిరంగ మార్కెట్లో రూ.5 నుంచి రూ.6 వరకు పలికిన కోడి గుడ్డు ధర ప్రస్తుతం రూ.8కు చేరింది. హోల్ సెల్ మార్కెట్లోనే ఒక్క కోడి గుడ్డు ధర రూ. 7.30పైసలు పలుకుతుండడం గమనారం. పౌల్ట్రీ రంగ చరిత్రలోనే ఇదే రికార్డు ధరని పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. మరోపక్క సామాన్యులు మాత్రం గుడ్డు ధరలు విని అమ్మో అంటున్నారు. గతంలో 30 కోడిగుడ్లు రూ.160170 వరకు విక్రయించే వారు. 10రోజులుగా 30 కోడి గుడ్లను రూ.210220 వరకు హోల్సెల్ మార్కె ట్లోనే విక్రయిస్తున్నారు. నాటు కోడి గుడ్లు అయితే ఒక్కో గుడ్డును రూ. 15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండుకు తగిన ఉత్పత్తి లేకపోవడం వల్లే కోడి గుడ్ల ధరలు పెరిగి పోతున్నాయని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో కలిపి రోజుకు సుమారు ఎనిమిది కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. అయితే కోడి గుడ్ల ఉత్పత్తికి అవసరమయ్యే దాణ, మక్కలు, చేపపొట్టు వంటి ధరలు పెరిగి పోవడంతో చాలా మంది పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల నిర్వహణ ఆపేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి తగ్గిపోయింది. ఒకప్పుడు ప్రతి రోజు కనీసం 20 కోట్ల గుడ్లు కోల్డ్ స్టోరేజ్లో నిల్వ ఉండేవని ఇప్పుడా పరిస్థితి లేదని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిదులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక్కో కోడి గుడ్డు ధర హోల్ సెల్లోనే రూ.7.30.రిటైల్ రూ. 8వరకు పలుకుంది. పౌల్ట్రీ చరిత్రలోనే కోడిగుడ్డుకు ఇంత ధర ఎప్పుడు లేదు. మరో రెండు నెలలు ఇదే ధర ఉంటుందని భావిస్తున్నారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడండి

తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

గ్రామంపై ఉన్న మమకారమో, ప్రజాప్రతినిధులపై ఉన్న అభిమానమో తెలియదు కాని, ఆంధ్రాలో వ్యాపారాలు చేసే తిగుళ్ళ కేశవులు, షేక్ జానీలు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనును సన్మానించి కేక్ కట్ చేసి తినిపించారు. అన్నారుగూడెంకు చెందిన తిగుళ్ళ కేశవులు, షేక్ జానీ కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, తిరువూరులో వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారు. అయితే వారు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను సన్మానం చేసి, వారిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, కేశవులు పాల్గొన్నారు.




# అభివృద్ధి చూసి ఓర్వలేక పుట్ట మధు మతిభ్రమించింది

**-కాటారంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అభివృద్ధి చూసి ఓర్వలేక పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండలకేంద్రంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. నీతి, నిజాయితీ నేర్పించినటువంటి నాయకుడు మా మంత్రి శ్రీధర్‌బాబని, కావున మేము నిన్ను ఏకవచంతో సంబోధించడం లేదన్నారు. పుట్ట మధు ఇసుక మాఫియా నడిపించిన, గత ప్రభుత్వంలో కమిషన్లకు కక్కుర్తిపడి ఇసుక లారీల కమిషన్లతో కక్కుర్తి పడ్డారని ధ్వజం ఎత్తారు. ఇసుక మొత్తం తీసి పునాది కడితేనే చెక్ డ్యాములు దృఢంగా ఉంటాయని, అది ముందు పుట్టమధు తెలుసుకోవాలని, నాణ్యతలేని చెక్ డ్యాంలు కట్టి ప్రభుత్వాన్ని వేలాది కోట్ల నష్టానికి గురి చేసిన గత ప్రభుత్వ పాలకులని అన్నారు. సిగ్గు లేకుండా ఇకనైనా మారండని, అశాస్త్రీయంగా, నీ కమీషన్‌ల కోసం, నాణ్యతా లోపంతో, నీ అనుచరులు, నీ బినామీదారులు కట్టిన చెక్ డ్యాంని వ్యతిరేకించాలన్నారు. నీ పేరు బయటికి



వస్తుందన్న భయంతోనే ఆరోపణలు చేస్తున్నావని అన్నారు. ఈ విషయం అందరికి అర్థం అయ్యిందని, నీ అనుచరులతో నువ్వు నాణ్యతలేకుండా కట్టినావ్ కనుకనే ఆ చెక్ డ్యాం కూలిపోయిందన్నారు. చెక్ డ్యాంలను శ్రీరాంనగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టలతో పోల్చినప్పుడే అర్థమయ్యిందని అన్నారు. 70 ఏండ్లలో కాంగ్రెస్ కట్టించిన ఏ ఒక్క ప్రాజెక్టు కూలిపోలేదన్నారు. 10 ఏండ్ల పాలనలో మీరు కట్టిన ప్రాజెక్టులు, వంతెనలు చివరికి చెక్ డ్యాంలు కూడా కూలి పోతున్నాయన్నారు. మంథని ప్రజలు అన్నీ చూస్తున్నారని, నీలాగా కోట్లకు పడిగెత్తలేదని అన్నారు. 5 ఏండ్ల అధికారానికే వందల ఎకరాలు, కోట్ల విలువైన రాజమందిరాలు కట్టుకున్న అవినీతి పరుడివని, నువ్వు శ్రీధర్ బాబుని అవినీతి పరుడని ఆరోపిస్తే బుద్ధి, జ్ఞానం ఉన్నవారెవ్వరూ నమ్మరన్నారు. మంథని సమాజం ఇవాల నిన్ను చూసి సిగ్గుపడుతున్నదని, పూలవనంలో గంజాయి మొక్కలాగా మేధావుల గడ్డలో నీ లాంటి వారు పుట్టడం దురదృష్టకరమన్నారు. నీకు చదువులేదు చదువుకున్నవాల్లని గౌరవించే ఇంగితం అంతకన్నా లేదన్నారు. చెక్ డ్యాంలు పిట్టలకు, జంతువుల కోసం కాదని అన్నారు. మంథని చెక్ డ్యాం ఎస్టిమేషన్ డబుల్ చేసి కోటి రూపాయలు మింగింది నువ్వనీ, జేబులు నింపుకోవడం కోసం తప్ప మంథని చెక్ డ్యాం ఏ రైతుకు అన్నంపెట్టిందో చెప్పాటలని డిమాండ్ చేశారు. అదృష్టవశత్తు గెలిచిన పుట్ట మధు ఒక్కసారి గెలిపించినందుకే ఎన్నో నిండు ప్రాణాలను తీశాడని, వామనరావు దంపతులను చంపించినావని, మంథని మధుకర్ హత్యను ఆత్మ హత్యగా చిత్రికరించినవవని, రంగయ్య పోలీసు స్టేషన్లో చనిపోతే బలవంతంగా రాజీ చేపించివని, మంథని చెక్ డ్యాంలో ఖమ్మంపల్లి చెక్ డ్యాంలో చనిపోయిన వాళ్లకు అన్యాయం చేసినవని అన్నారు. సమావేశంలో ఎన్ఆర్ఇజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, ప్రచార కమిటీ ఛైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, కడారి విక్రమ్, జాడి రాజేష్, మంత్రి నరేష్, జాగరి రాజబాపు, జాడి రమేష్, బీసుల నర్సయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం

**-బిఆర్ఎస్ నాయకురాలు కేదారి గీత**

**-బెతెస్థ ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

మహదేవపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



మహాదేవపూర్ గ్రామంలోని బెతస్థ ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకురాలు కేదారి గీత మాట్లాడుతూ..ప్రభు ఏసుక్రీస్తు



బోధించిన ప్రేమ, క్షమ, సేవా భావం ప్రతి మతానికీ పునాది అని అన్నారు. మతాలకతీతంగా ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగాలని ఆమె సందేశం ఇచ్చారు. శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలతో ప్రతి కుటుంబం వర్ధిల్లాలని ఆకాంక్షి స్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మతసామరస్యం గురించి ప్రభు ఏసుక్రీస్తు చెప్పిన పలు వాఖ్యలను ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు కేదారి గీత, మాజీ ఉప సర్పంచ్ సల్మాన్, అలీం ఖాన్, సయ్యద్ సాజిద్, కూర తోట రాకేష్, సునీత, జుబైర్, ఖదీర్, కడారి రమేష్, క్రైస్తవ మత పెద్దలు లింగాల రామయ్య, పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులం కాటారంలో విషాధం

**-జూనియర్ అసిస్టెంట్ జక్కు వీరయ్య హఠాన్మరణం**

**-ప్రిన్సిపాల్, సహచర ఉద్యోగుల దిగ్భ్రాంతి..**

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



కాటారం బాలుర గిరిజన గురుకుల జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగి జక్కు వీరయ్య హఠాన్మరణం పొందారు. స్థానిక విద్యా సంస్థ తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగి అయిన జక్కు వీరయ్య బుధవారం సాయంత్రం అస్వస్థతకు గురవ్వగా హన్మకొండ హాస్పిటల్ తీసుకెళ్లడంతో ట్రీట్మెంట్ జరుగుతు ఉండగా చనిపోవడం జరిగిందని తెలిపారు. వీరయ్య ఏపిఆర్ఎస్ సొసైటీలో ఉద్యోగ ప్రస్థానం మొదలు పెట్టి తర్వాత తెలంగాణ గిరిజన గురుకులంకు బదిలీ అయి సుదీర్ఘకాలం వారు సేవలు అందించడం గర్వించదగిన విషయం అని అన్నారు. స్నేహశీలి అయిన వీరు ఎందరికో సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ప్రస్తుతం జీవించి లేరన్న వార్త తెలియగానే ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సహచర ఉద్యోగులు, విద్యార్థులు, స్థానికులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

**-బీటీ రోడ్డు మంజూరుపై ఇబ్రహీంపల్లి గ్రామస్థుల హర్షం**

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో ఇబ్రహింపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన-రాజేష్,గ్రామ రైతుల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం పోతుల్వాయి బ్రిడ్జి నుండి బొప్పారం వరకు 3 కిలో మీటర్లకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహింపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు గ్రామ పంచాయితీకి మంచి పనులకు కృషి చేసుకుందామని ఆశిస్తున్నట్లుఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన -రాజేష్ తెలిపారు.

## గిరిజన కళాశాల జూనియర్ అసిస్టెంట్ మృతికి సంతాపం

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల యందు జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జక్కు వీరయ్య అకాల మరణం పొందారని తెలిపారు. గత 27 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో గిరిజన గురుకుల విద్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న వీరయ్య అంకితభావంతో పనిచేశారన్నారు. తను ఎక్కడ ఉన్న అందరితో కలిసి పోతూ తలన నాలుకలాగా మెలిగేవారని, వారి అకాల మరణం తట్టుకోలేక ఉపాధ్యాయులు, సన్నిహితులు మిక్కిలి దిగ్భ్రాంతి చెందారన్నారు. వారి స్వగ్రామమైన కమలాపూర్ మండలం గూడూరులో నిర్వహించిన అంత్యక్రియలో అధిక సంఖ్యలో పాల్గొని వారి ప్రేమను చూపించారని తెలిపారు. ఉపాధ్యాయులు సిబ్బంది స్వయంగా అంతిమయాత్రలో చివరి వీడుకోలు పలికారు.

## వాజ్‌పేయి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**-బిజేపి కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్**

**-కాటారంలో ఘనంగా వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు**

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో భారత రత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి 101 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఆత్మకూరి స్వామి యాదవ్, బొంతల రవీందర్, గోగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని భూపాలపల్లి లోని బెతేస్థ ఇవాంజెలికల్ ఇంటిగ్రేటెడ్ మినిస్ట్రీస్ చర్చి, జిఎం ఎస్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. చర్చి ప్రతినిధులు రాజా వీరు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సెగ్గేం సిద్దు, బీబీ చారి, నూనె రాజుకార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప దేవాలయంలో దివ్య పడిపూజ



నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో ఇరుకుల్ల మహాలక్ష్మి శంకరయ్య దంపతుల కుమారుడు శ్రీనివాస్ రజిత దంపతుల కుమారుడు దయాకర్ జన్మదిన సాయి తేజ స్వాతి లు నూతన వస్త్రాలతో పడిపూజ బాధ్యులుగా పాల్గొనగా ప్రధాన అర్చకులు దేవిశ్రీత్రా బృందం చే తాంత్రిక పూజ విధానంలో పదునెట్టాంబడి పై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారి పంచలోహ విగ్రహానికి అభిషేకాలు పల్లకి సేవలు చేయగా శిరస్సుపై నైవేద్యం స్వీకరించి స్వామివారికి సమర్పించగా భక్తులు మాలధర స్వాములు మహా అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. మహా అన్నప్రసాద వితరణ బాధ్యులుగా అచల్ దేవిష్ మిత్రా, దేవాలయ ప్రధాన అర్చకులు కేతుడి భవాని అశోక్ రెడ్డి, ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఊర్మిళ, ఓం సాయి రియల్ ఎస్టేట్ బృందం నర్సంపేట లింగాల అమృత వంశీధర్ రెడ్డి, పబ్బ దీప్తి , సదాశివుడు, తమన్నా ఎంటర్ప్రైజెస్ వరంగల్ గుట్టం వినిత్ తల్లి నాగమణి కీర్తిశేషులు పటూరి సోమయ్య సరోజన జ్ఞాపకార్థం వంశీకృష్ణ, అశోక్, అరుంధతి, రావుల శ్రీలత, లక్ష్మీనారాయణ, నార్ల సరస్వతిలు పాల్గొన్నారు.

## సూరిపల్లి సర్పంచ్‌ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సూరిపల్లి గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం రజిత సురేష్ గౌడ్‌తో పాటు గ్రామంలో ఉన్న అన్ని వార్డులు (10) వార్డులు కూడ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచిన సందర్భంగా సర్పంచ్ గడ్డం రజిత సురేష్‌ని,ఉప సర్పంచ్ గడుదుల రాజశేఖర్, వార్డు సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ కారింగుల సురేష్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ బండా సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ మారంపల్లి కొమ్ములు,పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ చార్ల మోహన్ రెడ్డి,నాయకులు పూజారి సాంబయ్య, దొమ్మటి నరేందర్ వార్డు సభ్యులు మాతంగి రాజు, కొంకాల సతీష్, యానరపు వెంకటమ్మ, బత్తిని కములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని క్రైస్తవ మతస్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన పూదోట సుధీర్ కుమార్, సురేష్ కుమార్ అనే సోదరులకు రాష్ట్ర మంత్రి ఎంతో సన్నిహితుడు గతంలో కూడా మంత్రి గ్రామాన్ని సందర్శించారు. ఇందులో భాగంగానే క్రిస్మస్ వేడుకల సందర్భంగా మిత్రులు ఇచ్చిన ఆహ్వానంతో మంత్రి బుధవారం రాత్రి గ్రామంలోని వారి ఇంటికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు బంధువుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. మంత్రి రాక సందర్భంగా స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, జిల్లా జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, మాదాసి చరణ్, మాదారపు చరణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్చడ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్చడ గ్రామంలో గురువారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి, సురేష్ చేతుల మీదుగా అందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన గొర్రెలు, మేకలకు అందించే నట్టల నివారణ మందు పంపిణీని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ మంగిలాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తోటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్న, మహిళా సమైక్య అధ్యక్షురాలు ముత్యం సరస్వతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక రామక్క, బాదావత్ పెద్దవేరు, ముత్యం భద్రయ్య, స్వామి, ఆకుల అశోక్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక



చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్చడ గ్రామంలో పలువురు నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరారు. బిఆర్ఎస్ కు చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావతల లద్దు, వీరు, తండా పెద్దమనిషి బాదావత్ వస్త్రం, వీరులు గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిచెరు రాజేందర్, భూక్య సురేష్, వెంకన్న, బాదావత్ పెద్ద వీరు, తేజావత్ శివ, ఆకుల అశోక్, సురేష్ నాయక్, షేక్ కయాజ్, కిషోర్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్ వన్ కాలనీలో మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. కాలనీకి చెందిన బొమ్మగంటి సారమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి కాలనీకి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జున్నుతుల మహేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు, వార్డు సభ్యులు ఈసంపల్లి ఐలయ్య, సాధు నర్సింగరావు, నర్మెట్ట సాంబయ్య, పసునూరి యాకోబు, రాజేష్, రాజేందర్, సాధురాజు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ యువ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో యువ కార్యకర్త గాయపడిన బాధితుడు వనపర్తి శోభన్ కుమార్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం పరామర్శించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా చెన్నారావుపేట గ్రామంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ వర్గాల పరస్పర దాడుల్లో శోభన్ కుమార్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే ఈ మేరకు ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని శోభన్ కుమార్ ను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సిద్దన్న రమేష్, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బండి హరీష్, వనపర్తి చేరాలు, తదితరులు ఉన్నారు.

## తిమ్మరాయినిపహాడ్ గ్రామ అభివృద్ధికి తగిన ప్రాధాన్యత



చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

తిమ్మరాయినిపహాడ్ గ్రామ అభివృద్ధికి తాను ఎప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మరాయిని గ్రామంలోని పునీత రాయప్ప చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా చర్చి ఫాదర్ యాగారెడ్డి సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన క్రిస్మస్ కేక్ కటింగ్ లో ఎమ్మెల్యే పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే గ్రామానికి రహదారి సౌకర్యాన్ని మరింత అభివృద్ధి చేశామన్నారు. పాపయ్యపేట మీదుగా గూడూరు మండలం గుండెంగా వరకు కొనసాగిస్తామన్నారు. అలాగే సాగునీటి సౌకర్యాన్ని మరింత అందుబాటులోకి తెస్తామన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవాలి అన్నారు.విద్వేషాలు, గొడవలకు పోకుండా ప్రజలు సన్మార్గంలో ప్రయాణించాలన్నారు అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మాజీజడ్పిటిసి ఏటుకూరి బాలజోజి, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, అర్జయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు.

## మల్లిపల్లి సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మల్లిపల్లి గ్రామానికి చెందిన డ్యాగం సుజాత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెల్పొందారు. గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వార్డు సభ్యులు కుక్కముడి కవిత రాజేందర్,డ్యాగం రాణి, గాజు శివాజీ, ఎరుకల పద్మ, నాయకులు డ్యాగం రాజేందర్, కుంట రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను ఎప్పుడూ మర్చిపోము

దుగ్గొండి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మర్చిపోమని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో గురువారం లక్ష్మీనారాయణ, కత్తి సాంబయ్య ల 36 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతీ కార్యకర్త నిరంతరం సైనికుల్లా పనిచేయాలన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను చేయాలన్నారు. దోపిడీ సమాజంలో రాజకీయాలు విలువలను కోల్పోయి వ్యాపారంగా మార్చి వేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్ది కాయల ఓంకార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాసి రవి, కుసుంబ బాబూరావు, వంగాల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, మాలోతు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహా దివ్య పడి మహోత్సవం

### శరణు ఘోషతో మారుమోగిన ఆలయ ప్రాంగణం

### పోటెత్తిన భక్తజనం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 25:** మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో బుధవారం మహా దివ్య పడి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగమ శాస్త్ర పండితులు జ్యోతిష్య రత్న బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పాలు ,పెరుగు ,తేనె ,నెయ్యి, చక్కెర, పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, కుంకుమ ,చందనం ,విభూతి ,పలు రకాల పుష్పాలతో భక్తజన సమూహాము నడుమ అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా పడి వెలిగించి స్వామి వారి దర్శనంతో



భక్తజనం తన్మయం పొందారు. మాలధారణ స్వాముల పేట తుళ్ళి ఆటలతో భక్తి పాటల గీతాలాపనలతో, స్వామివారి శరణు ఘోషనులతో ఆలయ ప్రాంగణం మారు మ్రొగింది. అనంతరం దాత మోడం వెంకటస్వామి సహకారంతో భక్తులకు అల్పాహారాన్ని అందజేశారు. మహావిష్ణు ఆలయానికి 8లక్షల విరాళం ప్రకటించిన నూతన సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు: శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం లో జరిగిన మహా పడిపూజ మహోత్సవంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు దంపతులు అయ్యప్ప దేవాలయంలో మహావిష్ణు ఆలయానికి 8 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ త్వరలోనే మహా విష్ణు ఆలయ నిర్మాణ పనులను చేపడతామని సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన శ్రీలత లక్ష్మణ్ బాబు దంపతులను శాలువాతో ఘనంగ సత్కరించి వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొల్సాని గౌరీ శంకర్, ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ గురు స్వామి, పర్వతాల లాలయ్య కునూరు అశోక్ గౌడ్, జూపాక కృష్ణ ,కూచన నరసింహారావు, మాల ధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంగపేట మండలంలో విస్తృత పర్యటన

### పరామర్శలు, అర్థిక సహాయం.

### అందించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు.



**మంగపేట డిసెంబర్ 25, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విస్తృతం గా పర్యటించారు. బాధితులను పరామర్శించి, ఓదార్చి, ఆర్థిక సహాయం చేస్తూ, పలకరిస్తూ తిరిగారు. మంగపేట మండలం లోని, తిమ్మంపేట, చీపురు దుబ్బ, కత్తిగూడెం. గ్రామాల్లో ..ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు పర్యటించారు. మంగపేట మండలం తిమ్మం పేట గ్రామంలో ఇటీవల అనారోగ్య రీత్యా చనిపోయిన గడదాసు పూర్ణచందర్, జిగట ముత్తమ్మలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని



ఇచ్చారు. చీపురు దుబ్బ, కత్తిగూడెం గ్రామాల్లో బాధితులను పరామర్శించి వారిని ఓదార్చి, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసారు. వారి కుటుంబా లకు భరోసా ఇచ్చారు ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాకుల మర్రి లక్ష్మణ్ బాబు. వీరి వెంట మంగపేట పిఏసీ ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ,తుమ్మ మల్లారెడ్డి, వాలీబాబా, ఏటూరు నాగారం మాజీ ఎం పి పి కొనేరు నగేష్, కొమరం ధనలక్ష్మి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్, తడూరి రఘు, కుర్బన్ అలీ, యలవర్తి శ్రీను, తిమ్మం పేట అధ్యక్షులు యాగ్గడి అర్జున్, రాజేందర్, కమలాపురం గ్రామ అధ్యక్షులు తుక్కని శ్రీను, సిద్ధం శెట్టి లక్ష్మణరావు, మండల నాయకులు బుట్టో, కర్రీ శ్రీను, కర్రీ శ్యాం బాబు, రాయి సాహెబ్, హుస్సేన్, పూర్ణ, పెరకాల గుంట అధ్యక్షులు పండ శ్రీను, కొత్త మల్లూరు అధ్యక్షులు మునిగేలసాంబులుసోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## గట్టమ్మ దేవస్థానం షాప్‌ల నిర్వహణకు వేలం పాట.

ములుగు జిల్లాక్రైమ్ బ్యూరో ప్రభాతవార్త



గట్టమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో షాప్ ల నిర్వహణకు బహిరంగంగా వేలం అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బహిరంగ వేలం బుధవారం రోజున పూజారులు, అధికారులు భక్తులు పాల్గొన్నారు. వేలంలో షాప్ లు దక్కించుకున్న షాప్ ల వివరాలు అధికారులు వార్త పత్రికకు తెలిపారు. కొబ్బరికాయలు అమ్ముకొను హక్కునకు రూ 12 లక్షల80వేలు, పసుపు కుంకుమ వ్యాపారానికి 4లక్షల20వేలు, కూల్ డ్రింక్ షాప్ నిర్వహణకు 1లక్ష90 వేలు, మొక్కజొన్న కంకుల విక్రయదారులు 20వేలు, బెల్లం అమ్మకం దారులు 75వేలు, హోటల్ రూ 20వేలు, జనరల్ షాప్ 25వేలు, పండ్ల వ్యాపారస్తులకి 13వేలు, కాఫీ షాప్ నిర్వహణకు 17వేలు, బొమ్మల విక్రయదారులు 12వేలు, ఐస్ క్రీమ్ షాప్ నిర్వాహకులు 45వేలు, చెరుకు రసం, కొబ్బరి బొండాలు కి 13వేలు హెచ్చు పాటగా నిర్ణయించడమైనదని తెలిపారు. ఈ వేలం పాట నిర్వహణలో పరిశీలకులుగా ఎం. అనిల్ కుమార్, పరకాల డివిజన్, డి. అనిల్ కుమార్, వరంగల్ డివిజన్ బి. శ్రీనివాస్, ఈవో కె. వెంకటయ్య, దేవాదాయ శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగపేట మండలంలో క్రిస్మస్ వేడుకలు.

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.



**మంగపేట డిసెంబర్25, ప్రభాతవార్త.** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు, గురువారం రోజున మంగపేట మండలం లోని నర్సింహసాగర్, గాంధీనగరం కమలాపురం, గ్రామాలలోనీ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లగా ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ను కోట్లాది మంది ప్రజలు జరుపుకుంటారు ఈరోజు న యేసుక్రీస్తు జన్మదిన సందర్బంగా ఘనంగా నిర్వాంచుకునే పండుగ క్రిస్మస్ అంటే యేసుక్రీస్తు ప్రార్ధన సమావేశం అని అర్ధం గా భావిస్తారు, అన్ని మతాల ప్రజలు సంపండ వర్గాలు కుడా పాల్గొని శాంతి, ప్రేమ, కరుణ, స్నేహం, చిహ్నాం గా భావిస్తూ ఈ సందేశం ను పంచుకుంటారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి లతో పాటు గా జిల్లా, నియోజకవర్గ, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుతుర్లపల్లి సర్పంచ్ శారదకు ఘన సన్మానం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన వెలుతుర్లపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహనరావు లకు శారద పూర్వ విద్యార్థులయిన స్నేహితులు గురువారం ఘనంగా సన్మానించారు. జిల్లాలోని మంగపేట మండలం రాజుపేట గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986 87 సంవత్సరం పదో తరగతి వరకు ఆమె చదువుకోవడంతో అప్పటి బ్యాచ్ కు చెందిన సహచర విద్యార్థులు అందరూ కలిసి కలివిడిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా శారద స్నేహితులు మాట్లాడుతూ బొజ్జా శారద మొదటి నుండి చదువులతో పాటు క్రీడలలోనూ మెండుగా రాణించేదని స్నేహితులు తెలిపారు. అంతేకాకుండా ఆమె స్నేహానికి అత్యంత విలువనిస్తూ తోటి మిత్రుల కష్టాలను గుర్తిస్తూ వారి అవసరాలకు తగ్గట్టుగా మెలుగుతూ ధైర్యంగా ఉండాలని హితబోధ చేసే వారిని పేర్కొన్నారు. చిన్నప్పటినుండి ప్రజలకు ఏదో రకంగా సేవ చేయాలనే తపనతో ఆమె ఆలోచనలు ఉండేవని అందుకు అనుగుణంగానే ఈరోజు గ్రామ సర్పంచ్ గా గెలిచి ప్రజలకు సేవ చేసే అదృష్టం శారదకు దక్కిందని స్నేహితులు ఆనందపడ్డారు. ఇంకా మున్ముందు కూడా రాజకీయాలలో అత్యున్నత పదవులు అధిరోహించి ప్రజలలో మంచి



పేరు తెచ్చుకొని ప్రజాసేవ కోసం పాటుపడాలని స్నేహితులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను పూలమాల బొకేలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి మిత్రులు మోర్తల. సిద్ధారెడ్డి, ముమ్మిడి. రాంబాబు, నలుకుర్తి. వెంకటలక్ష్మి, గూడపాటి. కనకదుర్గ, సోమ. లీలావతి, బొజ్జ. సావిత్రి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల కాపర్లు ఉచిత మందుల పంపిణీ ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ,డిసెంబర్ 25 ప్రభాతవార్త



గొర్ల కాపర్లు గొర్రెలకు ,మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, సీత రాజు లు అన్నారు. గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం మాదాపురం, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రెండు గ్రామాల్లో 23 94 గొర్రెలకు మేకలకు ఉచిత నట్టాల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ మందు వల్ల గొర్రెల్లో అంతర్పరాన్న జీవులు నశించి, అధిక బరువు, వ్యాధినిరోధక శక్తి పునరుత్పత్తి సామర్థం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ్యా నాయక్, బాలరాజు, పులిగిల్ల స్వామి ,జూకంటి ఆంజనేయులు, వార్డు సభ్యులు భాను ప్రకాష్ ,వెంకటేష్, వెన్నెల, వెటర్నరీ సిబ్బంది రాఘవేంద్ర ,శంషాద్దీన్ ,ప్రవీణ్ పాల్గొన్నారు

## ఓడిన సర్పంచ్ అభ్యర్థులు అధైర్య పడవద్దు



తుర్కపల్లి ,డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక సంస్థల్లో స్వల్ప మెజారిటీతో ఓడిన సర్పంచ్ అభ్యర్థులు అధైర్య పడద్దని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి, కొండాపురం, తిరుమలపురం, వీరారెడ్డిపల్లి ,గంధ మల్ల, ఇబ్రహీంపురం ,వెంకటాపురం ,ధర్మారం గ్రామాల్లో గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు మూడు సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అభ్యర్థులు అధైర్యపడవద్దని, గెలుపు ,ఓటములు సహజమని అన్నారు .ఓడిన, గెలిచిన గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం వాసాలమర్రి కొండాపురం గ్రామాల్లోని ఉప సర్పంచ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, పలుగుల ఉమారాణి నవీన్ కుమార్ ,సింగం సరస్వతి వెంకటేశం, కొండ్ర పుష్ప ముత్యాలు ,మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, బాలకృష్ణ,రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు బిచ్చు నాయక్, రాంజీ నాయక్ ,వెంకటేష్ నాయక్, అన్నారం రాజు, కరుణాకర్ ,మహేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కట్టు కథలతో కాలం గడుపుతున్న మదర్ డైరీ అధికారులు, పాలకవర్గం....

- తప్పుడు లెక్కలు చూపుతూ నష్టాల డైరీని లాభాలలో నడుపుతున్న ఎండి.....

8 బిల్లులు చెల్లించకుండా పాడి రైతులను మోసం చేస్తూ కాలయాపన.

.... రాజాపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

మదర్ డైరీ ఎండి, పాలకవర్గం కట్టు కథలతో కాలయాపన చేస్తూ పాడి రైతుల ఉసురు పోసుకుంటున్నారు. ఎనిమిది బిల్లులు చెల్లించకుండా పాడి రైతులను అనేక అవస్థలు పెడుతూ బలవంతంగా సంస్థ నుండి పంపిస్తున్నారు. లక్షకు పైగా లీటర్ల పాల సేకరణ ఉన్న మదర్ డైరీ 30 వేల లీటర్లకు పడిపోవడానికి కేవలం ఎండి పాలకవర్గమే ప్రధాన కారణం. ప్రస్తుత పరిస్థితులను అడ్డం పెట్టుకొని కొందరు డైరెక్టర్లు సంస్థ నుండి బయటకు వెళ్లడామని జిమ్మిక్కులు చేస్తుండగా, మరికొందరు కష్టాల ఊబిలో ఉన్న మదర్ డైరీ ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీనితోడు రాజకీయం మదర్ డైరీ లోకి ప్రవేశించడంతో రైతుల సమస్యల పరిష్కారం కావడం లేదు. తమ పాల బిల్లులు ఇవ్వాలని సంవత్సర కాలం నుండి డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ రైతులకు కుంటి సాకులు చెబుతూ బిల్లులు మాత్రం చెల్లించడం లేదు. మదర్ డైరీ లో ఎండిలుగా చైర్మన్లుగా ఉద్యోగులుగా పనిచేసిన పలువురు లక్షల రూపాయలు దండుకొని కోట్లకు పడగలెత్తి పాడి రైతులను నిండా ముంచారు. పాలను పాడి రైతులు ఇతర డైరీలకు పోస్తున్నప్పటికీ మదర్ డైరీ వారు వాడి రైతులను ఆపేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ఎండి, చైర్మన్ పాలకవర్గంపై ఆగ్రహ ఆవేశాలు ఉన్న పాడి రైతుల బకాయి బిల్లులు చెల్లింపు తో పాటు, రైతుల సమస్యలు పరిష్కారమే ఏకైక మార్గం.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఐల్లయ్య.



యాదగిరిగుట్ట, డిసెంబర్ 25,ప్రభాతవార్త:

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదిన్నాని పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి లో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకుంటున్నారని. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## మదర్ డైరీ వద్ద పాల ట్యాంకర్ అడ్డగింత

ఆలేరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:

పాల బిల్లుల చెల్లింపుల్లో పూర్తిగా విఫలమైన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) మరియు బోర్డు డైరెక్టర్లు తమ బాధ్యతను స్వీకరించి వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు ఎం.ఏ. ఇక్బాల్ డిమాండ్ చేశారు.గురువారం ఆలేరు



పాల సెంటర్ ఆవరణలో వివిధ గ్రామాల పాల సంఘాల చైర్మన్లు చేపట్టిన ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పాల సంఘాల చైర్మన్లు మదర్ డైరీ పాల ట్యాంకర్ను అడ్డుకుని ట్యాంకర్ ఎదుట భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఏ. ఇక్బాల్ మాట్లాడుతూ, పాలు సరఫరా చేసిన రైతులకు నెలల తరబడి పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడి రైతులు తమ జీవనాధారంగా పాలపై ఆధారపడుతున్నప్పటికీ, మదర్ డైరీ చైర్మన్, ఎండీ ల నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించకపోతే రైతులతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య అంతర్గత విభేదాల కారణంగా మదర్ డైరీని మూతపడేయాలనే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు వెంటనే జోక్యం చేసుకొని యాదగిరిగుట్ట దేవస్థానం నెయ్యి కాంట్రాక్టును మళ్లీ మదర్ డైరీకే అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. మదర్ డైరీ సంస్థ భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ, సంస్థ ఎండీ ఇష్టానుసారంగా లాభనష్టాలపై స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఇకనైనా ప్రస్తుత ఎండీ ను తొలగించి, అనుభవం గల ఐఏఎస్ అధికారిని ఎండీగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బహాపేట పాల సంఘము చైర్మన్ భాస్కర్ రెడ్డి, మంతపురి సర్పంచ్, చైర్మన్లు పసుల సతీష్ రెడ్డి, తీపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, రంగయ్య పాల్గొన్నారు.

## సప్తాహము లో రేణికుంట భవాని శంకర భజన బృందం.

. రాజాపేట డిసెంబర్ 25 ప్రభాతవార్త

సిద్దిపేట జిల్లా మర్కుక మండలం భావానందపురం శ్రీ రుక్మిణి పాండురంగ ఆశ్రమం లో జరుగుతున్న అఖండ హరే రామ హరే కృష్ణ సప్తాహము కార్యక్రమంలో రాజపేట మండలం రేణికుంట శ్రీ భవాని శంకర భక్త బృందం గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవాని శంకర భక్త బృందం ఉదయం నుంచి నామ సంకీర్తనలో పాల్గొన్నారు. . ఆశ్రమ వాతావరణం అంతా నామ స్మరణతో మార్మోగింది. అన్నప్రసాద వితరణ లో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

తుర్కపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తుర్కపల్లిలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న దేశానికి దశా దిశా నిర్దేశం చేసిన ధర్మ శీలుడని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్ , ఆకుల సైదులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్పాషా,బానోతు శత్రు నాయక్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ, డొంకన శేఖర్ యాదవ్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, ఆకుల శ్రీను, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు మాడోత్తు రాము నాయక్ ,మాజీ మండల కార్యదర్శి బత్తుల అనిల్ కుమార్, వట్టిపల్లి కృష్ణ, నాగారం నరసింహులు ,కానుగంటి భాను పాల్గొన్నారు

## ధాబా సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు

రాజాపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

రాజపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్షయ దాబా సిబ్బందిపై దాడి చేసి గాయపరిచి ఫర్నిచర్ ధ్వంసం చేసిన దయ్యాల మల్లేష్ మరికొండరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అక్షయ ధాబా మేనేజర్ మాపు భాస్కర్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు అయింది. గత నెల 25 తేదీ రాత్రి రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన దయ్యాల మల్లేష్ తన స్నేహితులతో కలిసి అక్షయ ధాబాకు వచ్చి రూ. 970 విలువైన భోజనం చేశారు. బిల్లు చెల్లించాలని అడగడంతో దయ్యాల మల్లేష్ వాగ్వాదానికి దిగుతూ, బెదిరింపులకు పాల్పడటంతో పాటు ధాబా ఎదుట అశ్లీలంగా ప్రవర్తించి గందరగోళం సృష్టించినట్లు, ఈనెల 23వ తేదీ సాయంత్రం దయ్యాల మల్లేష్ తన స్నేహితుడు బాలరాజుతో కలిసి మళ్లీ ధాబాకు వచ్చి, మహిళలు కూర్చున్న కారణంగా వేరే క్యాబిన్లో కూర్చోవాలని దాబా మేనేజర్ కోరడంతో, అతనిపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడి చేశారని తెలిపారు. అదే రోజు రాత్రి భయంతో ధాబాను మూసివేసిన సమయంలో, దయ్యాల మల్లేష్, బాలరాజు తమ స్నేహితులతో కలిసి ధాబాలోకి అక్రమంగా ప్రవేశించి మావు భాస్కర్తో పాటు అక్కడ పనిచేస్తున్న వంటకారి జీత్ మోడిలిపై ఇనుప కడాయితో దాడి చేసి తీవ్రంగా బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వాలు శాశ్వతం కాదు దేశం గొప్పది

రాజాపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాజాపేట టౌన్ అధ్యక్షులు సాధనబోయిన శంకర్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు శాశ్వతం కాదు దేశం గొప్పదని, సుపరిపాలన ఆవశ్యమని దేశం గర్వించదగ్గ జాతిరత్నం వాజ్పేయి గొప్ప కవి పండితుడు దార్శనికుడు కర్మయోగి అజాతశత్రువు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు,,ఈ కార్యక్రమంలో జిల్లా యువమోర్చా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు,సంపత్, చిలిమేలపల్లి లక్ష్మణ్,బీరయ్య, సురేష్, భరత్, బొంగోని నర్సింహులు, గవ్వల సిద్దేశ్వర్, గొట్టిపాముల సాయి( న్యాయవాది) రంగ నరేష్, బెడిద కృష్ణ, సత్తయ్య, సంతోష్, ఐరేణి శ్రీధర్, బర్మా శ్రీశైలం, బండి సిద్దులు, పబ్బోజు శ్రీధర్, వెంకటేష్, ప్రవీణ్, వేణు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ కూడలి వద్ద వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## జహంగీర్ ను పరామర్శించిన గొంగిడి సునీత

ఆలేరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:



పటేల్ గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడీ చికిత్స నిమిత్తం ఆయనను హైదరా బాదులోని ఆక్సీ కేర్ హాస్పి టల్ లో చేర్పించారు. మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురు వారం హాస్పిటల్ కి వెళ్లి జహంగీర్ ను పరామర్శించారు. జహాంగీర్ కు రోడ్డు ప్రమాదం జరిగిన రోజే తన మాతృమూర్తి చనిపోవడం కనీసం తన మాతృ మూర్తిని చివరి చూపుల కూడా జహాంగీర్ నోచుకోకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జహంగీర్ త్వరగా క్షేమంగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమెతో బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ పటేల్ గూడెం బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మధు ఉన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని

**డిసెంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:క్రైస్తవుల పవిత్ర క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెరూసలెం బాప్టిస్ట్ మినిస్ట్రీ చర్చి, రివైవల్ క్రిస్టియన్ సెంటర్ చర్చి లలో ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాయిని పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, శాంతి మరియు మానవత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. యేసుక్రీస్తు సందేశం సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి లకొనాలని ఆకాంక్షించారు. అన్ని మతాలు, వర్గాలు కలిసిమెలిసి జీవించడమే తెలంగాణ సంస్కృతి అని, అలాంటి ఐక్యతను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విబి జీ రాంజీ స్కీమును రద్దు చేయాలి

**ఉపాధి చట్టాన్ని నిర్వీర్యాన్ని చేయడాన్ని ఖండించండినాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలి**

**డిసెంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కొట్లాడి సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు గ్రామీణ ప్రజలంతా, కార్మికులు కలిసికట్టుగా నడవాలనీ, ఈ నెల 27న హనుమకొండ నక్కలగుట్ట లోని కాళోజి విగ్రహం వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలనే డిమాండ్ ను పట్టించుకోకుండా ఉన్న కూలీల సంఖ్యను తగ్గిస్తున్నదని ఎత్తిచూపారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని వీబీ జీ రామ్‌జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలనీ, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. నవంబర్ 21న నాలుగు లేబర్ కోర్టులను అమలు చేయాలని కోరుతూ నోటిఫికేషన్ ఇచ్చిన దానిని రద్దుచేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని రమేష్ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో 2.5 లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాముడి సెంటిమెంట్, మతం మత్తులో ప్రజలను ముంచి దేశ సంపదను మోడీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని



విమర్శించారు. అందులో భాగంగానే కార్పొరేట్లకు, భూస్వాములకు ఆంటకంగా ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ పోతున్నదని విమర్శించారు. ఓ పక్కన ఇందిరాగాంధీ, నెహ్రూ, గాంధీ మీద రాజకీయ దాడి చేస్తూనే మరోవైపు దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం అన్ని పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకుని ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. 2047 కల్లా దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలనే ఉద్దేశ్యంతో మోడీ పాలనలో ఆర్ ఆర్ ఎస్ ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నదని తెలిపారు. . పథకానికి రాముడి పేరు అర్థం వచ్చేలా పెట్టి పేదల పొట్టగొట్టేలా నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి బోట్ల చక్రపాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముమ్మిడి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి భాషా వ్యవహారం మార్చుకోవాలి

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేశావు**

**శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి**

**డిసెంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్‌ను రానివ్వను అని అంటున్న రేవంత్ రెడ్డి ముందుగా మీరు రాజకీయాల్లో, అధికారంలో ఉండేది ఈ మూడేళ్లే అన్న సత్యాన్ని గుర్తుంచుకోండి అని అన్నారు. సీఎం మాట్లాడుతున్న భాషతో ప్రజలు ఇప్పటికే ఈసడించుకుంటున్నారు, అసహ్యించుకుంటున్నారు. లాగుల్లా తొండలు విడుస్తా, కండ్లు పీకి గోళీలు ఆడుత, పేగులు మెడలో వేసుకుంటా, రంగా బిల్లా, నీ అవ్వ అనే మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి పరాన్నజీవి (పారసైట్) అయితే, కేసీఆర్ స్వయం ప్రకాశమైన నాయకుడు. తెల్లారి లేస్తే కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామనే మీ అజెండా ద్వేషమే తప్ప అభివృద్ధి కాదని మరోసారి రుజువైంది. కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పోరాట యోధుడు. సాధించిన రాష్ట్రాన్ని కేవలం పదేళ్లలోనే దేశంలోనే నెంబర్-1 రాష్ట్రంగా నిలిపిన గొప్ప పాలనాదక్షుడు..ఆ మహానాయకుడే లేకపోతే తెలంగాణ రాష్ట్రం కల్ల. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అని కేసీఆర్ గారు మీకు రెండేళ్ల సమయం ఇచ్చారు. గంభీరంగా అన్ని గమనిస్తు వచ్చారు.. కానీ ఈ రెండేళ్లలో మీరు సాధించిన ఘనకార్యాలేమిటి? గురుకుల హాస్టళ్లలో వరుస ఘటనలతో విద్యార్థుల హాహాకారాలు..యూరియా కోసం రైతు!!ల పడిగాపులు..ఫ్యూచర్ సిటీ, హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్ దందాలు..ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారాల్లో, తెలంగాణలో అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు అబద్ధపు ప్రచారాలు..ఆరు గ్యారంటీలు - అటకెక్కాయి..420 హామీలు - అటకెక్కాయి..జాబ్ క్యాలెండర్ అటకెక్కింది..తులం బంగారం అటకెక్కింది..మహిళలకు ..2500 అటకెక్కింది..విద్యార్థినులకు స్కూటీలు అటకెక్కాయి..గతంలో తీళిళీ హాయంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ లాంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలు అటకెక్కాయి..అడవి సోమన్‌పల్లి చెక్‌డ్యామ్‌ను పేల్చివేశారని, వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్ గారు ఇటీవల స్వయంగా పరిశీలించి స్పష్టం చేశారు. ఇవే మీ రెండేళ్ల పాలనలో సాధించిన ఘన కార్యాలు. రెండేళ్లుగా గమనించిన కేసీఆర్, ఇటీవల ఒక్క ప్రెస్‌మీట్‌లోనే మీ అసమర్థ, అవినీతి, దిశ దశ లేని పాలనను ఎండగట్టారు. ఇక రానున్న రోజుల్లో సభలు, సమావేశాలు జరిగితే ప్రజలు ఎక్కడ తిరగబడతారో అన్న భయం ఆవహించి, దాన్ని కప్పిపుచ్చుకునేందుకు బజారు భాషలో మాట్లాడటం అత్యంత దుర్మార్గమైన, నీతిమాలిన, హేయమైన చర్య. గతంలో కూడా కాళేశ్వరం రిపోర్టుపై చర్చకు అసెంబ్లీకి రండని సవాలు చేసి, స్పెషల్ ఫ్లైట్ వేసుకుని కేరళకు పరారైన చరిత్ర మీది. ఒట్లు వేసి ఓట్లు వేయించుకోవడం..తర్వాత పలాయనం చిత్తగించడం..ఇదే మీకు తెలిసిన రాజకీయ విద్య. ఫార్ములా-ఈ రేస్‌ను కేటీఆర్ రాష్ట్రానికి తీసుకొస్తే దుబారా అంటారు..ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సితో ఈవెంట్ పెట్టి సింగరేణి నిధులు ఖర్చు చేస్తే దుబారా కాదా? ఈ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రశ్నిస్తున్న హరీష్ రావు, కేటీఆర్‌లపై కూడా దిగజారుడు భాషే. ఎదిరిస్తే కేసులు, ప్రశ్నిస్తే లాగులు, తొండలు -ఇదే మీ పాలనా శైలి. ఇది నిస్సందేహంగా అరాచక, అసమర్థ, అవినీతి పాలన. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బజారు భాషను వదిలి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తున్నాం. అద్దె మైకుల అరుపులు మాని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని హెచ్చరిస్తున్నాం. చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్టు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడు. కాంగ్రెస్ నాయకులు అనుభవించాల్సిన పదవిని వేరే పార్టీ నుండి వచ్చిన రేవంత్ రెడ్డి అనుభవిస్తున్నాడు. రాజకీయంలో ఇలాంటి దిగజారుడు మాటలు ఇప్పటివరకు ఎవరు చేయలేదు. రేవంత్ రెడ్డి భాషా వ్యవహారం మార్చుకోవాలి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసం చేశాడు. కెసిఆర్ అమలు చేసిన అనేక పథకాలను అమలు చేయడం లేదు. తెలంగాణ రాష్ట్ర సంపాదన సృష్టించడం రావడం లేదు. రేవంత్ ల ప్రయోజనాల కోసం పాటుపడే పార్టీ. తెలంగాణకు నెంబర్ వన్ ద్రోహి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మూడు లక్షల కోట్లతో ఏ ఒక్క మేజర్ పనిని చేపట్టారా. కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల సదానందం, కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, శోభన్, నాయీముద్దీన్, రామ్మూర్తి, బుద్దె వెంకన్న, వినీల్ రావు, మూటిక రాజు యాదవ్, గండ్రకోట రాకేష్ యాదవ్, చాగంటి రమేష్, సంపతి రఘు, దేవమ్మ, జేకే , మునుకుంట్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఒకే పేజీలో 12 నెలల క్యాలెండర్ రూపొందించిన లాస్య సాయి ప్రకాష్

**డిసెంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:హనుమకొండలోని నయీమ్ నగర్ ప్రాంతానికి చెందిన సర్కారు బడిపంతులు కూరపాటి సత్య ప్రకాష్ రావు తనయి చిన్నారి లాస్య సాయి ప్రకాష్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ లోని 12 నెలలకు సంబంధించిన సమాచారాన్ని ఒకే పేజీలో పొందుపరిచి అందరిచే శభాష్ అనిపించుకుంటుంది. ప్రస్తుతం లాస్య సాయి ప్రకాష్ నయీమ్ నగర్ లోని తేజస్వి ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నది. క్యాలెండర్ పై భాగాన ప్రజలను చైతన్య పరిచేలా పలు సామాజిక అంశాలతో కూడిన నినాదాలు రాశారు. గతంలో తన తండ్రి తయారుచేస్తుండగా చూసి తన రూపొందించినట్లు లాస్య సాయి ప్రకాష్ తెలిపారు. లాస్య సాయి ప్రకాష్ రూపొందించిన క్యాలెండర్ను పాఠశాల కరస్పాండెంట్ రేవూరి జన్నారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు చూసి అభినందించారు

## వాజ్పేయి జన్మదిన సందర్భంగా రక్తదానం

**డిసెంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:వరంగల్ మట్టేవాడకు చెందిన తోట రాజేశ్వరరావు ఇప్పటివరకు 134 సార్లు రక్తదానం చేశారు. గురువారం అటల్ బీహార్ వాజ్పాయ్ జన్మదిన సందర్భంగా వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో తను స్వయంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో తాను 134వ సారీ రక్తదానం చేసి తన రికార్డును తానే అధిగమించారు. తనతో పాటు 20 మందితో రక్తదానం చేయించారు. ఇతను హన్మకొండలోని ఆర్య సమాజం లో పూజారిగా పనిచేస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తుంటాడు. అంతేకాక రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలు కాపాడటంలో ముందుంటాడు. గురువారం ఎంజీఎం లో తను ఏర్పాటు చేసిన రక్తాన్ని శిబిరంలో 134వ సారి రక్తదానం చేయడంతో ఎంజీఎం హాస్పిటల్ కి చెందిన డాక్టర్ రాంబాబు హాస్పిటల్ సిబ్బంది తోట రాజేశ్వరరావును ఘనంగా అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు.

## అటల్ బిహారీ వాజ్ పేయ్101 జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి: డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అటల్ బిహారీ వాజ్ పెయి 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలు మండల అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని, భారతరత్న ,రాజనీతిజ్ఞుడు అని అటల్ బిహారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, గండు సారయ్య, కిషన్, వేణు, శ్యామ్, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంతియాజ్ వేషాలు ఇంతింత కాదయా

**గతంలో సొంత మైనారిటీ ప్రజలతో విబేధాలు..**

**పండగ పూట సొంత పార్టీ కార్యకర్తలపై విమర్శలు..**

**ఎమ్మెల్యే అండదండలతో డివిజన్లో ఇష్టారాజ్యం..**

**రాణా అడ్డాగా స్వపక్షం ప్రతిపక్షం నేతలపై బెదిరింపులు..**

వరంగల్ క్రైం డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రిష్మస్ పండగ పూట వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ లో కాంగ్రెస్ ప్రెసిడెంట్ వర్సెస్ కాంగ్రెస్ కార్యకర్తల గొడవ స్థానిక పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కించాయి. బ్యానర్లలో డివిజన్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ ఫోటో పెట్టలేదంటూ ఏనుమముల పోలీసులతో బెదిరింపులకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. అధ్యక్షుని నోటి మాటతో జానీ అనే



వ్యక్తినీ పోలీసులు తీసుకెళ్లారని పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ తతంగం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో పార్టీ పరువును రోడ్డున పడేసింది. డివిజన్ స్థాయిలో పార్టీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్న జానీ అనే వ్యక్తి తనకు ఎక్కడా పోటీ వస్తాడోనని పోలీసులతో ఇబ్బందులు చేసే ప్రయత్నం చేస్తున్నారని సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు జరిగాయి. డివిజన్ ప్రెసిడెంట్ అత్యుత్సాహంతో యేండ్లుగా కష్టపడి పనిచేసిన కార్యకర్తల మీద పోలీసుల సహాయంతో అక్రమ కేసులు పెట్టిస్తున్న తీరును ఖండించారు. నిజా నిజాలు తెలుసుకోకుండా పార్టీ నాయకున్ని రాణాకు పిలిపించి బెదిరింపులకు ప్రయత్నం చేసిన ఏనుమాముల పోలీసుల తీరుపై అనేక విమర్శలు చేశారు. షాడో ఇన్స్పెక్టర్ గా చెలామణి అవుతున్న డివిజన్ అధ్యక్షుడిపై గతంలో మీడియాలో కథనాలు వచ్చినా అధిష్టానం చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ఇంతియాజ్ కు ఎమ్మెల్యే అధిక ప్రాధాన్యత ఇవ్వడం సరైన పద్ధతి కాదని వాదిస్తున్నారు.



ఎమ్మెల్యే జిల్లా అధిష్టానం స్పందించి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉంటున్న వాళ్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇష్యూ పబ్లిక్ కావడంతో సంబంధం లేని కారణాలు పోలీసులు చెప్పడం హాస్యాస్పదంగా మారింది. పండగ పూట ఎప్పటిదో కారణం చెప్పి ఇప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు పిలిపించడమే పలువురికి అర్థమయ్యి అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి.

## మొగిలిచర్లలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ "మొగిలిచర్ల "గ్రామంలో "కాక వెంకటస్వామి మోమెరియల్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్రీడలు శారీరక, మానసిక, ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం



ప్రోత్సహిస్తుందని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. క్రికెట్ కోచ్ లు, పీడీలు, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చర్చి అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందించిన సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్**

గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఏసుప్రభు లోకానికి అందించిన ప్రేమ, కరుణ, అనురాగం, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని పిలుపునిచ్చారు. భయానికి బదులు భక్తి, నిరాశకు బదులు విశ్వాసం మన జీవితాలకు దారి చూపుతాయని తెలిపారు. ఏసుప్రభు బోధించిన త్యాగం, సోదరభావం, సేవా గుణాలు సమాజ ఐక్యతకు మార్గదర్శకమని పేర్కొన్నారు."..తెలుగు బాప్టిస్ట్ చర్చ్ అభివృద్ధి



పనుల కోసం తనవంతు సహకారంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం విశేషం . ప్రభుత్వం నుండి కానీ లేదా ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సహకారంతో కానీ వారి మిత్రబృందం తోడ్పాటుతో పది లక్షల రూపాయలకు తగ్గకుండా చర్చ్ అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇది సర్పంచ్ గారి సేవా దృక్పథానికి, మతసామరస్య భావనకు నిదర్శనంగా గ్రామ ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ క్రిస్మస్ వేడుకలు గీసుగొండ గ్రామంలో ఐక్యత, సోదరభావం, శాంతి సందేశాన్ని మరింత బలంగా చాటి చెప్పాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ జాన్ వెస్లీ , గీసుగొండ ఉపసర్పంచ్ కోట ప్రమోద్ ,, సంఘ పెద్దలు దౌడు అనిల్, దౌడు ప్రశాంత్, దౌడు నర్సయ్య, దౌడు సునీల్, దౌడు రాజు, కోలా కుమారస్వామి, దౌడు బాబు, పసుల రాజేందర్, పొగాకు బిక్షపతి, మేకల యాకోబు, ఇనుముల ప్రభాకర్, దౌడు రాజేష్, మేకల అశోక్, దౌడు రాంబాబు, 12వ వార్డు సభ్యులు, 11వ వార్డు సభ్యులు పసుల యుగేందర్, 1వ వార్డు సభ్యులు పాకనాటి మధు, దొనికెల రాము, తుప్పరి రాంబాబు, కోట విజయ్ తదితర ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఉచిత కృత్రిమ కాలు పంపిణీ శిబిరం

**ఆలయ ఫౌండేషన్ సహకారం తో జరుగు శిబిరం ను సద్వినియోగం చేసుకోగలరు**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

వరంగల్ సిటి డిసెంబర్25 ప్రభాతవార్త



ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో,భగవాన్ మహావీర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ కాలు (ఆర్టిఫిషియల్ లింబ్) పంపిణీ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు ఆద్వర్యం లో జరిగిన సమావేశంలో ఆలయ ఫౌండేషన్ స్థాపకులు పరికిపండ్ల నరహరి,భగవాన్ మహావీరు ట్రస్ట్ వారి సహకారంతో ఈ నెల 27,28,తేదీలలో వరంగల్ నగరంలో లో కొత్తవాడ,ఎం.వి. కాలనీ, పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రమాదాలు,వ్యాధులు లేదా ఇతర కారణాల వల్ల కాలు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ఉపయోగకరంగా ఉంటుదన్నారు.అర్హులైన దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా కృత్రిమ కాలు అమర్చనున్నారు.ఆలయ ఫౌండేషన్ విద్య, వైద్య,ఉపాధి తో పాటు సేవా కార్యక్రమాలు చేస్తుందని సతీష్ బాబు తెలిపారు.ఈ శిబిరానికి వరంగల్ నగరం తో పాటు పరిసర ప్రాంతాల నుంచి అర్హులైన దివ్యాంగులు పాల్గొనవచ్చుని,ముందస్తు నమోదు తప్పనిసరి అని నిర్వాహకులు తెలిపారు. నమోదు మరియు ఇతర వివరాల కోసం 9490133650, 9885981959, 9949446802, 7095915728 నంబర్లను సంప్రదించాలని కోరారు.సమాజంలోని దివ్యాంగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవితాల్లో కొత్త వెలుగు నింపుకోవాలని ఆలయ ఫౌండేషన్ వారు విజ్ఞప్తి చేశారు. బైరి మురళీకృష్ణ,తాళ్ల సమ్మయ్య,బైరి శ్యాంసుందర్,మెరుగు అశోక్ ,కూచన క్రాంతి, చిలువేరు రాజేందర్, దేవేందర్,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పేయి ఆదర్శ ప్రాయుడు

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

వరంగల్ సిటీ డిసెంబర్ 25 ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జన్మదినం వేడుకల 33 వ డివిజన్ చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ వాజ్‌పేయి త్యాగం మరువలేనిదని గ్రామాల అభివృద్ధి అయన హయాంలోనే జరిగిందని అన్నారు.దేశ ప్రధానిగా అయన దూర దృష్టి వల్లే నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు.దేశానికి సుపరిపాలన కోసం అయన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన మహనీయడని అన్నారు. ఆయన నేర్పిన భావజాలం, దేశం పట్ల,రాజ్యాంగ వ్యవస్థల పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికి మార్గదర్శనంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వలుపదాసు అనిల్, గోరంటాల హరిబాబు, తాటి పాముల బిక్షపతి, సామల భాను చందర్, సీనియర్ నాయకులు గోనే రాజయ్య, కూచన సాంబమూర్తి, కుచన రాజేష్, చివర్ల స్వామి, తదితర డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి



**రఘునాథపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

యువత స్వశక్తితో ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, సర్పంచ్ బొల్లం ఉమారాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మైసూర్ అయ్యంగార్ బేకరిని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరి మీద ఆధారపడకుండా యువత స్వయం కృషితో ఎదిగి నలుగురికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ద్యావర యాకయ్య, మినుముల వెంకట్ రెడ్డి, లెనిన్ బేకరీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచులను సన్మానించిన ఆదర్శ ఆటో యూనియన్.



**.బచ్చన్నపేట, డిసెంబర్25 ప్రభాతవార్త :**

ఆదర్శ ఆటో యూనియన్ ఆద్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచులకు సన్మానం చేశారు. గురువారం బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన ఆదర్శ ఆటో యూనియన్ సంబంధించిన సభ్యులు గోపాల్ నగర్ గ్రామం సర్పంచు పెరబోయిన కళ్యాణి పరుషరాములు, బసిరెడ్డిపల్లి ఉపసర్పంచులుగా పంజాల కరుణాకర్ ఎన్నికైన సందర్భంగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



**బచ్చన్నపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రాలతో పాటు పల్లెలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలో ఉదయం 11 గంటల



నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన ల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. పలు గ్రామాలలో ఆయా గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువు పాస్టర్ల ఆద్వర్యంలో నూతన సర్పంచులకు ఉపసర్పంచులకు వార్డు సభ్యులకు సన్మానం చేశారు.

## కొమ్మూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**బచ్చన్నపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీలో మండల ఇన్చార్జి బండకింది హరిబాబు, మాజీ మసూద్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. కొడవటూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు మిన్నలాపురం జలంధర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొడవటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లం శ్రీనివాస్,మల్లం సిద్దులు, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అందరూ కలిసి పార్టీ కోసం పనిచేయాలని కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి సూచించారు

## కేసిరెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను



**బచ్చన్నపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి గ్రామం అభివృద్ధికి కృషి చేస్తానని కేసిరెడ్డిపల్లి గ్రామం సర్పంచ్ అరె రవిందర్ అన్నారు. గురువారం సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు కేసిరెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి మట్టి రోడ్డు వేయించడం ప్రారంభించారు. గెలిచిన మూడు రోజుల్లోనే పని ప్రారంభించడం పట్ల వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల ప్రశాంత్, గుంటుపల్లి సతీష్ కుమార్, నర్ర దామోదర్ రెడ్డి, కర్నాల వేణుగోపాల్, యాదవ్ల విజయభాస్కర్ ,మల్లవరం వినయ్ కుమార్ ,చల్ల అనిల్ రెడ్డి, నర్రా యాకం రెడ్డి, తుడుం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

**నర్మెట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



నర్మెట మండలంలోని క్రిస్టియన్ సోదరులు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గుంటూరు పల్లి, ఆగాపేటలలో విద్యుత్ దీపాలతో ప్రార్ధనా మందిరాలను



అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయురారోగ్యాలతో పాటూ అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరారు.

# జనగామ వార్త



## ఘనంగా వాజ్పేయి జన్మదిన వేడుకలు



**జనగామ టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

:బిజెపి సీనియర్ నాయకులు, భారత్ రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101 జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జనగామ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక చౌరస్తాలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అనంతరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రమేష్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శివరాజ్ యాదవ్, కొంతం శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు, ఉపాధ్యక్షు లు దేవరాయ ఎల్లయ్య, హరిచంద్ర గుప్త, పవన్ శర్మ, చంద్రయ్య, డాక్టరు కల్నల్ బిక్షపతి, డాక్టర్ శశిధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి తోకల హరీష్, శంకర్ పాల్గొనగా బిజెపి సీనియర్ నాయకులు కీర్తి నర్సయ్య సన్మానం చేశారు. అనంతరం అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు.

## ఘనంగా వాజ్ పేయ్ జయంతి వేడుకలు



**రఘునాథపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 101 వ జయంతి సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో గురువారం వాజ్పేయి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ.... రాష్ట్రనీతిజ్ఞత, ప్రజాస్వామ్య విలువలు అచంచలమైన దేశభక్తికి అటల్ జీ జీవితం ఒక నిదర్శనం అని కొనియాడారు. అతడు జన్మించిన రోజుని జాతీయ సుపరిపాలన దినోత్సవంగా జరుపుకోవడం మన అందరి అదృష్టమన్నారు. కార్యక్రమం అనంతరం బస్టాండ్ సమీపంలోని ప్రజలకు పండ్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, మర్కాల వెంకటరెడ్డి వల్లాల ఉపేందర్, కట్ల సదానందం,ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, మండల ఉపాధ్యక్షులు నీలారపు సంపత్, మండల కార్యదర్శి బానోత్ చందర్ నాయక్, గిరిజన మొర్చ మండల అధ్యక్షులు ధీరావత్ కిషన్ నాయక్, మండల నాయకులు మంద రాములు,కుమార్, బూత్ బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**బచ్చన్నపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని పోచన్నపేట సర్పంచ్ ఫీరోజ్ తెలిపారు. గురువారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో సర్పంచ్ ఫీరోజ్ తో పశువైద్యాదికారి నజిరుద్దిన్ కలిసి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిదే మల్లేష్, తుప్పితి నర్సింహులు, చంద్రయ్య, బిక్షపతి, బాలరాజు, సత్తయ్య, కిష్టయ్య, కరుణాకర్, నాగయ్య, సిద్దులు పశువైద్య సిబ్బంది మల్లేషం పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గ కార్యాలయం లో వాజ్పేయి చిత్రపటానికి నర్సంపేట పట్టణ, అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని, మన దేశ పౌరుషాన్ని , పరాక్రమాన్ని పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోధాత్తుడు. పోక్రాన్ అణుపరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు. సుపరిపాలనకు నిలువెత్తు రూపం అన్నారు. మన భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 వ జయంతి సందర్భంగా ఆ మహానీయునికీ ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి కేవలం భారతదేశ మాజీ ప్రధాని మాత్రమే కాకుండా, భారత రాజకీయాలకు మార్గదర్శకుడైన యుగపురుషుడని అన్నారు. దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, సుశాసనమే లక్ష్యంగా పనిచేసిన ఆయన నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా గౌరవం పొందిందని పేర్కొన్నారు.భారత్ ఏ భూభాగపు ముక్క కాదు, జీవంతమైన మహాసభ్యత అనే అటల్ జీ భావజాలం నేటి తరాలకు దిక్సూచి అని తెలిపారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన అటల్ జీ ఆశయాలు, విలువలు యువత ఆచరించాల్సిన ఆదర్శమని, ఆయన చూపిన బాటలోనే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బిజెపి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు కూనమళ్ళ పృద్విరాజ్,కుంభం కోమల్ రెడ్డిశీలం సత్యనారాయణ, మాల్యాల సాంబమూర్తి, దుగ్యల సమ్మయ్య,నూనె రంజిత్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, గంగిడి మహేందర్ రెడ్డి,నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శులు చేను నరేష్, మాస్ శివ, ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి థౌటం నిశాంత్, కందికొండ ప్రభాకర్,అబ్బారబోయిన రాజు, యువ మోర్చా జిల్లా నాయకులు చిలువేరు అన్వేష్,కుసుమ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో ఏర్పాటు చేయాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ విజ్ఞప్తి**

**నెక్కొండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



నెక్కొండ ప్రాంతంలో రైల్వే మెయింటనెన్స్ డిపో లేదా మెగా మెయింటనెన్స్ ట్రైన్ డిపో ఏర్పాటు చేయుటకు చొరవ చూపాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి నెక్కొండకు చెందిన గటిక అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇండియన్ రైల్వేస్ పరిధిలో కాజీపేట్ మహబూబాబాద్ మధ్య మెగా రైల్వే మెయింటనెన్స్ డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ908 కోట్లు మంజూరు చేయనుండగా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు 400 ఎకరాల భూమిని సేకరించి రైల్వే శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ డిపో ఏర్పాటు వల్ల దాదాపు 5000 మందికి ప్రత్యక్ష ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు.ఈ మెగా డిపోను నెక్కొండ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే, వేలాది మంది ఉద్యోగులు అక్కడ నివాసం ఏర్పరుచుకుంటారని, ఫలితంగా విద్యా సంస్థలు, రవాణా సదుపాయాలు, కార్పొరేట్ ఆసుపత్రులు, వాణిజ్య రంగం మరియు మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన వెల్లడించారు. దీని ద్వారా నెక్కొండ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని గట్టి నమ్మకం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టు సాధ్యమైతే, అది ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రాజకీయ జీవితంలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అలాగే ఎంపీ బలరాం నాయక్ ఇంకా సహకారంతో ఈ ప్రాజెక్టును నెక్కొండకు తీసుకురావాలని కోరారు. ప్రత్యేకంగా నెక్కొండ లావుడియా వాగ్య నాయక్ తండ మధ్య లేదా నెక్కొండ ఇంటికన్నె మధ్య ప్రాంతంలో ఈ మెగా డిపో ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు రైల్వే శాఖ సర్వే పనులు ప్రారంభించకపోవడంతో, ఇదే సరైన సమయమని, ఎమ్మెల్యే చొరవ తీసుకుంటే ఈ ప్రాజెక్టు తప్పక సాధ్యమవుతుందని గటిక అజయ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. నెక్కొండ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించాలని ఆయన కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నల్లబెల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని గ్రామాలలో చర్చిలలో క్రీస్తు జననం గురువారం ఘనంగా జరిగాయి. సిఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవరెండ్ ప్రసాద్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ మెడికల్ కాలేజ్, ఎంజీఎం మాజీ ప్రొఫెసర్ డా. నాగేల్లి సామెల్ హాజరై క్రిస్టియన్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు



ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుకొని కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణీ చేపట్టారు.ఆయా గ్రామాల చర్చిలలోని పాస్టర్లు క్రీస్తుకు సంబంధించిన శాంతి సందేశాలను వినిపించారు.మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

**-బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు...**

మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంట్లో, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. క్రైస్తవులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది కేక్ కట్ చేయడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలో ని చర్చిలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియ చేయడంతో పాటు మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

# పార్టీ కోసం పని చేస్తే అన్యాయంగా సస్పెండ్ చేశారు

**చెన్నారావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



దశాబ్దాల కాలంగా ఇతర పార్టీలకు వెళ్లక కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పనిచేస్తే తమను అన్యాయంగా సస్పెండ్ చేశారని పార్టీ నుండి సస్పెండ్ అయిన పలువురు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ చెన్నారావుపేట గ్రామంలో సాదు మధుసూదన్ రెడ్డి, నన్నెబోయిన రమేష్ యాదవ్, ఎనగందుల జయేందర్ రెడ్డి, చిట్టె రవికుమార్, ధోని కమలమ్మ, చెవ్వ వెంకన్నలను మండల పార్టీ అధ్యక్షులు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాగా సస్పెండ్ కు గురైన వారు చెన్నారావుపేట గ్రామంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎప్పుడు పార్టీ విధేయులు గానే ఉన్నామన్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీతో సంబంధం లేదని వ్యక్తిగతంగా జరిగేవన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవన్నారు. కనీసం విచారణ చేయకుండానే అన్యాయంగా సస్పెండ్ చేశారన్నారు. మరి కొంతమంది ద్రోహులు ఉన్నప్పటికీ పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అందరిని ఎన్నికల ముందే సమన్వయం చేయాల్సిన అధిష్టానం ఏం చేసిందన్నారు. తమ సస్పెండ్ ఎప్పటికీ చెల్లదన్నారు. తొందరపాటు నిర్ణయాలతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తే మండలంలో పార్టీ మనుగడ కష్టంగా మారుతుంది అన్నారు. ఎన్నికల్లో ఎవరు ఎలా పని చేసారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధిష్టానం ప్రజలు కార్యకర్తల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలి తప్ప ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు.




## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ నందు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిపాల్గొని దైవ ఆరాధికుల మధ్య నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరుణామయుడు యేసుక్రీస్తు ఆశీర్వాదం నిండుగా ఉండాలని అన్నారు.యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం, మానవత్వ విలువలు మనందరి జీవితాలకు మార్గదర్శకంగా నిలవాలని కోరుకుంటున్నాను.ప్రతి కుటుంబం ఆనందంతో, ఆరోగ్యంతో ఉండాలని క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నా చెల్లి వెంకటనారాయణ గౌడ్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి మంద ప్రసాద్, మంద ప్రకాష్, కొమ్ముల నవీన్, కొమ్మల కర్ణాకర్, డేవిడ్, కిరణ్, తడుగుల విజయ్, రాజు సంపంగి సాలయ్య తోటకూరి సదానందం, వార్డు అద్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బు బిళ్ళపై వాజ్పేయి చిత్రం


**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణానికి చెందిన కళాకారుడు,పర్యావరణ వేత్త, వన ప్రేమి అయిన గోకా రామస్వామి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి 101 జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ వారి చిత్రాన్ని సబ్బు బిళ్ళ పై చెక్కి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.వాజ్ పేయి 65అడుగుల విగ్రహాన్ని లక్నో లో ఏర్పాటు చేయడం దేశానికే గర్వ కారణమని గోకా రామస్వామి తెలియజేశారు.ఎన్నో శిల్పాలను సబ్బు బిళ్ళల పైన, కర్ర చెక్కల పైన చెక్కిన గోకా రామస్వామి కి ఎన్నో అవార్డులతో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ ను సాధించారని.ఈ సందర్భంగా స్వచ్ఛంధ సంస్థల తరపున గోకా రామస్వామి కి స్వచ్ఛంధ సంస్థల తరపున స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే

**నర్సంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



క్రిస్మస్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తంకుమార్ తల్లిదండ్రులతో పాటు వారి కుటుంబ సభ్యులంతా మాధవ రెడ్డి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య శ్రీనివాస్ వేముల సాంబయ్య గౌడ్, బొబ్బాల రమణారెడ్డి, వాణిజ సెల్ అధ్యక్షులు గంధం నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, చింతల సాంబ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండం రతన్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి పట్టణ కార్యదర్శి గిరిగాండ్ రమేష్ గౌడ్ పట్టణ కమిటీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు సందేశం విలువలతో కూడిన బలమైన సమాజాన్ని నిర్మిస్తుంది

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ఏసుక్రీస్తు సందేశం ప్రేమ, క్షమ, సేవ వంటి విలువలతో కూడిన బలమైన సమాజాన్ని నిర్మిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని మంజూరునగర్, సుభాష్ కాలనీ, కాకతీయకాలనీ, కాశీంపల్లి, సీఆర్ నగర్ మరియు బాంబులగడ్డ చర్చిలల్లో జరిగిన



క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలల్లో ఎమ్మెల్యే కేకు కోసి వేడుకలు జరిపారు. అనంతరం ఆయా చర్చిలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ పండుగ సామరస్యాన్ని పెంపొందించి, మానవ సంబంధాలను బలోపేతం చేసి, సంఘ ఐక్యతను పెంచుతుందన్నారు.బలమైన సమాజ నిర్మాణంలో క్రీస్తు సందేశం పాత్ర, ప్రేమ మరియు శాంతి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల మధ్య బంధాలను బలోపేతం చేయడంలో సహాయపడతాయన్నారు. ఏసుక్రీస్తు ప్రేమ, క్షమ, దయ, సేవ వంటి క్రైస్తవ విలువలు సమాజానికి పునాదిగా నిలుస్తాయన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు

**రేగొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్ గురువారం పరామర్శించారు. తెలంగాణ ఉద్యమకారుడు పత్తి బుచ్చిరెడ్డి తల్లి మల్లమ్మ మృతిచెందగా ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గీత కార్మిక కుటుంబానికి చెందిన తాళ్లపల్లి వసంత గుండెపోటుతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రాన్ని చెందిన సాధన పెళ్లి ప్రవీణ్ మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గౌడ సంఘం అధ్యక్షులు తడక మల్లేష్ గౌడ్, గండి శంకర్, గండి తిరుపతి, మైస భిక్షపతి, మోటపోతుల సంతోష్, గుండెబోయిన శంకర్, మాదగాని సురేష్, అన్నారపు వెంకన్న, గండి నరేష్, మంతెన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులుగా ఎల్లండి నరేష్

**రేగొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



ఉపసర్పంచ్ ల ఫోరం రేగొండ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎల్లండి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండలం లోని బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో 23 గ్రామ పంచాయితీల ఉప సర్పంచ్ లు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచుల ఫోరం మండల కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడు గా చుక్క జనార్ధన్, ఉపాధ్యక్షులు గా పెండెల శంకర్, ఆకుతోట తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నీరటి రంజిత్, కార్యదర్శి గుర్రం రమేష్ , కోశాధికారిగా గడల చిన్న సాంబయ్య, కార్య వర్గ సభ్యులుగా గుర్రం రాంబాబు, రాజేష్, బండి వెంకటేష్, సకినాల రవీందర్ లను ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎల్లండి నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.



## వైకుంఠ ఏకాదశి ని విజయవంతం చేయాలి

**చిట్యాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



మండలంలోని నైన్ పాక లోని అతి పురాతన ఆలయమైన శ్రీ సర్వతోభద్ర నా పాక ఆలయంలో ఈనెల 29 నుండి జరిగే వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలను మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కట్ల కోళ్ల ముండయ్య, మాజీ చైర్మన్ యాదండ్ల రాజయ్య, సర్పంచ్ నక్క భాస్కర్, ఆలయ పూజారి ప్రభాకరాచార్యులు కోరారు. ఈ మేరకు గురువారం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ చిట్టప్రగడ ప్రకాష్ దంపతులను, ఎస్ ఈ సివిల్ రామ్ ముత్యాలరావు దంపతులను కలిసి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఇ రామ్ ముత్యాలరావు మాట్లాడుతూ అతి పురాతన నా పాక శ్రీ సర్వతోభద్ర ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పూజలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో టి ఆర్ వి కె ఎస్ హెచ్ 58 , జెన్కో రాష్ట్ర అధ్యక్షుడు రగోతం, చల్పూర్ భక్తి మండలి వ్యవస్థాపకులు రామదాసు, తిరుపతి, రేగూరు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల లో ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు

**చిట్యాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బీహార్ వాజ్పేయి జయంతి వేడుకలను బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానిగా వాజ్ పేయి దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు చెక్క నరసయ్య, మండల మొగిలి, గజనాల రవీందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య, గుండా సురేష్, అశోక్, రాయిని శ్రీనివాస్, చింతల రాజేందర్, కత్తుల ఐలయ్య, అనుప మహేష్, మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, వేల్పుల రాజ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



**జయశంకర్ వార్త**
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## క్యాంప్ కార్యాలయంలో అయ్యప్ప పడిపూజ

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



భూపాలపల్లి మంజూరు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ మహా అన్న ప్రసాద కార్యక్రమం అత్యంత కనులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వాములతో కలిసి భిక్ష చేశారు.

## ఐఎన్‌టియుసి ఇన్చార్జి వైస్ ప్రెసిడెంట్ గా హుస్సేన్

**భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచ్ ఇంచార్జి వైస్ ప్రెసిడెంట్ గా షేక్ హుస్సేన్ తాత్కాలికంగా నియమిస్తూ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్న మధుకర్ రెడ్డి తన సొంత పనుల నిమిత్తం ఇతర దేశాలకు నెల రోజులపాటు వెళుతున్న క్రమంలో తాత్కాలికంగా ఈ నియామకాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. నెలరోజులపాటు బ్రాంచి కార్యకలాపాలను షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ మధుసూదనాచారి

**రేగొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పత్తి బుచ్చిరెడ్డి తల్లి పత్తి మల్లమ్మ గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి పరామర్శించారు. మల్లమ్మ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు బింగి భిక్షపతి, గుర్రాల సుమన్ రెడ్డి, పసుల అశోక్, సిరికొండ యువసేన మండల కార్యదర్శి రాజు, పోచంపల్లి మాజీ సర్పంచ్ సామర్ల శ్రీనివాస్, మూలగుండ్ల విజేందర్రెడ్డి, గన్ రెడ్డి మనోహర్ రెడ్డి ఉన్నారు.

## మండల కమిటీ ఎన్నిక

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 25, ప్రభాత వార్త:**



పెరిక సంఘం మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో మండల కమిటీ సమావేశం నిర్వహించి సమావేశంలో మండల కమిటీతో పాటు, రంగాపురం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.మండల కమిటీ అధ్యక్షుడుగా బాల్ద రాజు, ఉపాధ్యక్షులుగా గోళ్ళ రాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ భూమయ్య, కార్యదర్శి అప్ప సురేష్, కోశాధికారి మేడి శెట్టి రవీందర్ ఎన్నిక కాగా గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడుగా మూత రవి.శ్రీరామ్ మొగిలి ఎన్నికైనట్లు గ్రామ ఉపసర్పంచ్ సంఘం నాయకుడు అప్ప శ్రీనివాస్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన సంఘం నాయకులను సర్పంచ్ రేసు మమత అభినందించారు.

# రత్నకుమారి మరణంతో గంధంపల్లిలో విషాదచాయలు

**-రత్నకుమారి భౌతికకాయాన్ని మెడికల్ కాలేజికి అందజేత**

**-వెనిగళ్ల ఇటి పేరు.. సేవలకు మారుపేరు**



**బయ్యారం, డిసెంబర్25, ప్రభాతవార్త:**

హైద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజిలో విద్యనభ్యసించి అదే కళాశాలలో బయో కెమెస్ట్రి ప్రొఫెసర్ సుదీర్ఘకాలం సేవలందించిన గుత్తా రత్నకుమారి(78) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. గుత్తా రత్నకుమారి ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందినవారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వెనిగళ్ల కుటుంబాలు అంటే సేవా కార్యక్రమాలు మన కంటిముందు దర్శనమిస్తాయి. ప్రస్తుతం మరణంలో కూడా తన సేవలను ఆపని గుత్తా రత్నకుమారి స్వగ్రామం గంధంపల్లి వెనిగళ్లవారి ఆడపడుచు. 1947లో గంధంపల్లిలో జన్మించిన ఆమె ఇక్కడే చదువుకొని ఈ పాఠశాలలో చదివిన మొట్టమొదటి మహిళా డాక్టర్ అయ్యారు. ఈమె తమ్ముడు డాక్టర్ వెనిగళ్ల జగన్మోహన్‌రావు ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రముఖ డాక్టర్‌గా పేదలకు తన సేవలను అందిస్తున్నారు. గంధంపల్లి గ్రామానికి చెందిన వీరి బందువులు వెనిగళ్ల రవికుమార్ అమెరికాలో ఉంటూనే చేతన ఫౌండేషన్‌ను స్థాపించి రెండు తెలుగురాష్ట్రాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చైతన ఫౌండేషన్‌లో రవికుమార్ సొదరులు అనిల్‌కుమార్, వెంకటేశ్వరరావులు ఇక్కడ ఉండి తెలుగు రాష్ట్రాలో తమవంతు ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో వేలమంది పేద విద్యార్థులకు ఆన్‌లైన్ చదువుల కోసం లాప్‌టాప్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. గంధంపల్లికి చెందిన వెనిగళ్ల ఆనంద్‌ప్రసాద్ స్వగ్రామంలో ప్రజా కళ్యాణ మంటపాన్ని నిర్మించారు. ఇలా వెనిగళ్ల కుటుంబీకులు అందరు మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండడం, ఉన్నతమైన వ్యక్తిత్వంతో సేవా కార్యక్రమాలు చేస్తూ పుట్టిపెరిగిన ఊరుకు, కన్న తల్లిదండ్రుల వంశవృక్షానికి పేరు ప్రఖ్యాతలు తెస్తూ పలువురికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. రత్నకుమారి భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కాలేజికే దానం చేసి మహోన్నతమైన నిర్ణయం తీసుకున్నారు. అనేకమంది వైద్యులకు మార్గదర్శకులుగా నిలిచిన ఆమె జీవితం మొత్తం వైద్య విద్యసేవకే అంకితం చేశారు. విద్యార్థినిగా మొదలైన ఆమె ప్రయాణం ప్రొఫెసర్‌గా పరిపూర్ణత సాదించి చివరకు తన భౌతిక కాయాన్ని కూడా అదే కళాశాల సేవకే అంకితం చేయడం అపూర్వం. గాంధీ మెడికల్ కలేజిలో బయోకెమెస్ట్రీ ప్రొఫెసర్‌గా పనిచేసిన రత్నకుమారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 15న హైద్రాబాద్‌లోని జయనగర్‌లోని వారి స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆమె తండ్రి రాఘవయ్య నుండి ప్రగతిశీల భావాలను అందిపుచ్చుకున్న రత్నకుమారి తన భౌతికకాయాన్ని సాంప్రదా య పద్ధతులను పక్కనబెట్టి గాంధీ మెడికల్ కాలేజికి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. ఆమె నిర్ణయంలో భాగంగా గాంధీ మెడికల్ కాలేజి బాధ్యు లకు రత్నకుమారి భౌతిక కాయాన్ని అందించి నట్లు ధృవపత్రాన్ని ఆమె భర్త రాధాకృష్ణమూర్తికి అందజేశారు. ఈ మేరకు కళాశాల సీనియర్ ప్రొఫెసర్లు ఆమె భౌతికకాయంపై పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. చనిపోయిన వారి భౌతిక కాయాలను సాంప్రదాయాల పేరుతో కాల్చివేయటాలు కాకుండా మెడికల్ కాలేజి విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా డోనేట్ చేసే ఆలోచనలను ప్రొత్సహించేలా రాధాకృష్ణమూర్తి తీసుకున్న నిర్ణయం ఉందని సన్నిహిత మిత్రులు,పెద్దలు కొనియాడారు.








## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండా సర్పంచ్,ఉపసర్పంచ్

**బయ్యారం, డిసెంబర్25, ప్రభాతవార్త:**



జగ్గుతండా పంచాయతీ పరిధిలో వివిధ క్రైస్తవ సంఘాల బోధకులు వెంకటరెడ్డి, జాన్‌పాల్, ఖండవెల్లి ఏలియా దైవ సంబోదకులుగా ఉన్న ప్రార్ధన మందిరాల్లో గురువారం క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పాల్గొని గ్రామపంచాయతీ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పాస్టర్ల దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గుతండా పంచాయతీ 1వ వార్డు సభ్యులు సావిత్రి, రెండోవార్డు సభ్యుడు యాకేష్, నాల్గవ వార్డు సభ్యులు పావని, ఏడోవార్డు సభ్యుడు దుర్గారావు, తమ్మిశెట్టి రామదాసు, తునికిపాటి నాగేంద్రచారి, ఎలగోటి సునిల్‌యాదవ్, వాసం అనిల్, వట్టం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గార్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:**



లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఏసుక్రీస్తు భక్తులు గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గార్ల, జీవంచపల్లి, పోచారం, పినిరెడ్డిగూడెం, రాంపురం, నగరం, యాదనాయక పురం, ముల్కనూరు, సీతంపేట వివిధ గ్రామాల్లో ఆర్‌సిఎం, సిఎస్ఐ, పెంతుకోస్తు చర్చిలలో క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరానగర్, అంబేద్కర్ నగర్ చర్చిలలో, ఏసు కృపా ప్రార్ధన మందిరం, వివిధ ప్రార్ధనా మందిరాల్లో క్రైస్తవులు లోక రక్షకుడు ఏసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలతో వేడుకున్నారు. ఆయా చర్చిలల్లో పాస్టర్‌లు మాట్లాడుతూ సాటి మనుషులతో ప్రేమ, దయ, కరుణ, త్యాగం, ఏసు జీవితం అందరికి బోదపడేలా చేసిందని అన్నారు. లక్ష రక్షకుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడువాలని ప్రేమతో దేనినైనా జయించవచ్చని ఏసు జీవితం ప్రపంచానికి మార్గనిర్ధేశం చేసిందన్నారు. అనంతరం హిందూ, ముస్లిం సొదరులతో మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కులాలు వేరైనా మనమంతా ఒక్కటేనని చాటారు. వడ్లమూడి దుర్గాప్రసాద్, ఝాన్సీ లక్ష్మి, వెంకటరెడ్డి, బానోత్ పార్వతిహత్తిరాం, ఆయా పార్టీల నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్25, ప్రభాతవార్త:**

అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ అన్నారు. గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతి, మనువాదం అశాస్త్రియమైందన్నారు. దేశంలో మెజార్టీ ప్రజలకు సహజసిద్దమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడ లేని విధంగా మనదేశంలో బ్రహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశానికే ప్రమాధం అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. భారత రాజ్యాంగం అమలుకోసం ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## క్రీస్తు జయంతి వేడుకల్లో దుప్పట్ల పంపిణీ

**బయ్యారం, డిసెంబర్25, ప్రభాతవార్త:**



బయ్యారం మండల మేజర్ గ్రామపంచాయతీలో అగస్టిన్ చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో రైతువేధికలో జరిగిన జీసస్ హోమ్ పర్షియన్ మినిస్ట్రీస్ సంఘంలో క్రీస్తు జననమదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, 5వ వార్డు సభ్యులు కత్తి రమేష్‌రాజా పాల్గొని ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శీతాకాలం దృష్టిలో ఉంచుకొని నిరుపేదలకు కత్తి రమేష్‌రాజా తండ్రి కత్తి సత్యం జ్ఞాపకార్థం కాలనీలోని నిరుపేదలకు, వృద్దులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, రమేష్, రవి, రఘు, నాగరాజు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్దురాలు కన్నుమూత

**గార్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:**



మండలపరిధిలోని రాంపురం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు దార్ల నాగేష్ మాతృమూర్తి శతాధిక వృద్దురాలు దార్ల ముత్తమ్మ (100)అనారోగ్యంతో మృతిచెందింది. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ మండల నాయకులతో కలసి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపిపి శ్రీనివాస్, రమేష్, నాగరాజు, సురేష్, వెంకటేష్, లచ్చు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**రేగొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యమకారుడు పత్తి బుచ్చిరెడ్డి తల్లి పత్తి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని గురువారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. మల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, రేగొండ టౌన్ ప్రెసిడెంట్ కోలేపాక బిక్షపతి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు ఏడెల్లి శాంతి రెడ్డి, గోగుల చంద్రాకర్ రెడ్డి, గుర్రాల సుమన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

చిట్యాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త:



నిరుపేద యువతులకు వివాహ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ ద్వారా రూ 100116 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. చెక్కులు మంజూరైన లబ్ధిదారులు ఉదయం జరిగే చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## భద్రాచలం వైకుంఠ ఏకాదశి వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

చిట్యాల, డిసెంబర్ 25 ప్రభాత వార్త ;

భద్రాచలంశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వారి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవం వాల్ పోస్టర్ ను స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి ్మ




అంతయ్య చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణను రామకోటి పుస్తకాలను శ్రీ రామదాసు భక్తి మండలి చెల్పూర్ కమిటీ సభ్యుడు క్యాతం నరేష్ కుమార్, బైరంభద్రయ్య ల ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తోటం లక్ష్మి ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, సీతారాముల ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ మీద ఉండాలని ఆకాంక్షి ం చారు. సీతారాముల ఆశీస్సులతో అందరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్ నాలుగో వార్డ్ మెంబర్ తౌటం నవీన్, మెడిపల్లి శ్రీనివాస్. గ్రామస్తులు పాల్గొన్నారు.

## మచ్చలేని మనిషి సంజీవరావు

భూపాలపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

స్వార్థం లేకుండా మచ్చలేని మనిషిగా ప్రజలందరికీ సేవ చేసిన ఘనత దాసారపు సంజీవరావుకు దక్కుతుందని సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎం వి రావు, ఐఎన్టీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి అధ్యక్షతన గురువారం రాత్రి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి పర్సనల్ విభాగంలో చేసిన సేవలతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కు చేసిన సేవలను కొనియాడారు. 20 ఏళ్ల పాటు సింగరేణిలో సుదీర్ఘ ప్రయాణం చేసిన సంజీవరావు ఆయన ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ లో సైతం తన సేవలను అందించారని, ఆయన లోటును భర్తీ చేయలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ చంద్రశేఖర రావు, బ్రాంచ్ కార్యదర్శి మండల శ్రీనివాస్, రాయమల్లు, చంద్రగిరి శంకర్, రవి పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో ఘనంగా క్రిస్మస్

కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవా

క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలో సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి పాల్గొని కేక్ కట్ చేసి సంఘస్తులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో నీతిగా,నిజాయితీగా



పరిపాలన కొనసాగిస్తానని స్థానిక కాలనీ,చర్చి అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు. యేసు క్రీస్తు ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మనందరికీ ఐక్యతను నేర్పే గొప్ప పండుగని మతం ఏదైనా మానవత్వం ముఖ్యమని యువత మంచి మార్గంలో నడుచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రార్థన మందిరాలు శాంతి ఐక్యతను పెంపొందించే కేంద్రాలుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య మాజీ సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య మాజీ ఎంపీటీసీ కట్ల ఉపేందర్ సంకు శ్రీనివాస్ రెడ్డి యాకరాజ్యం ధన సరి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొండ్రేటి రవీందర్ సాయిబాబా గోపి కుమార్ ప్రవీణ్ సందీప్ పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పాయ్ ఆశయాలు నేటితరానికి ఎంతో స్ఫూర్తిదాయకం

### బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

నేలకొండపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్ పాయ్ ఆశయాలు నేటితరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిచారు. పలువురు బిజెపి సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అధికారం చేతిలో ఉన్నప్పటికి కూడా వినయం విడువని మహోన్నత వ్యక్తిత్వం గల మహానేత అటల్ బిహారీ వాజ్ పాయ్ అని ఆయన కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికి దేశం సంక్షేమంకోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. రాజకీయ మాటలతో కాదు ప్రజల నమ్మకం కోసం, వారి బాగు కోసం నడవాలనీ చెప్పేవారని ఆయన అన్నారు. దేశ ప్రధానిగా గ్రామ, గ్రామాలలో అభివృద్ధితో పాటు దేశంలో గొప్ప సాంకేతిక విప్లవంను తీసుకువచ్చిన గొప్ప నేతగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరవు, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, మండల సీనియర్ నాయకుడు గెల్లా చక్రపాణి, మండల బిజెపి నాయకులు కందరబోయిన గోపి, ఎలిగేటి గిరి, దేశబోయిన వేణుబాబు, జోగుపర్తి నారాయణ, బ్రమ్మారపు ఉదయ్, రాజపుత్ర సాయి, బొమ్మవరపు నాగరాజు, జల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్

నేలకొండపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

ఇటీవల ముజ్జుగూడెం గ్రామంలో మృతి చెందిరేగళ్ళ తులిశమ్మ దశదిన కర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మృతురాలు రేగళ్ల తులిశమ్మ చిత్రపటం వద్ద సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ పూలుజల్లి ఘనంగా నివాళులు ఆర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు లింగం యులమంద, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం,



# తొర్రూరు వార్త

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నరసింహులపేట డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలో నర్సింహులపేట పెద్ద నాగారం రామన్నగూడెం



కొమ్ములవంచ ఎర్రచక్ర తండా పడమటి గూడెం గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు వేడుకల సందర్భంగా అన్ని గ్రామాల్లో స్థానిక చర్చి నుండి ఆటపాటలతో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల సందర్భంగా రామన్నగూడెం గ్రామంలో కొలవరశక్తి ప్రార్థన మందిరంలో పాస్టర్ ప్రభుదాస్ ఆధారంలో కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాధిక ఉప సర్పంచ్ ఉమేష్ ఆయా గ్రామాల చర్చి ఫాదర్లు ప్రభు చరణ్ ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ సెలక్షన్ కమిటీలో సురేష్ నియామకం

నరసింహులపేట డిసెంబర్25 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుండి 28వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే 72వ సీనియర్ బాల బాలికల కబడ్డీ క్రీడ ఉత్సవాల సెలక్షన్ కమిటీలో నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన తోట సురేష్ ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కాసాని వీరేష్ ముదిరాజ్ మహేందర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అయ్యప్ప నామ సంస్కారాలతో మారు మోగిన మండల కేంద్రం

నరసింహుల పేట డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్థానిక శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి గ్రామ పడిపూజను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప నామ నామ సంవత్సరలతో ఆటపాటలతో మండల కేంద్రం మారు మోగింది అనంతరం సాయంత్రం వేళ స్థానిక శివాలయం నుండి అయ్యప్ప స్వామి రథోత్సవాన్ని వాడవాడ ఊరేగింపు ద్వారా పడిపూజ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ గురు స్వాములు యాదగిరి మధు అయ్యప్ప భక్తులు రమేష్ శేఖర్ విజయ్ విక్రమ్ రవీందర్ రెడ్డి రమేష్ ప్రేమ శీను తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో క్రిస్మస్ వేడుకల సందడి

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

మండలంలో గురువారం క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు జననం తర్వాత జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా గూడూరుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలలో పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. క్రిస్మస్ కేక్‌లు



కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. గూడూరు, చంద్రుగూడెం ప్రాంతాల్లో ఉన్న చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు, ప్రార్థనల్లో సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ వెంట ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, కార్యదర్శి సూర గంగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, వార్డు సభ్యులు కిషన్, శ్రీను, శిరీషరాజేష్‌లతో పాటు ఆర్ఎంపి శివ, శ్రావణ్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వానరాలకు అంత్యక్రియలు

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*


శ్రీరామ భక్తుడు ఆంజనేయస్వామి ప్రతిరూపాలుగా చూసుకునే వానరాల పట్ల భక్తి భావాన్ని, మానవత్వాన్ని ప్రదర్శించడం మనకు తెలిసిన



విషయమే. మృతి చెందిన వానరాలను మిగతా జీవుల్లాగా వదిలేయకుండా అంత్యక్రియలు నిర్వహించే సందర్భాలను కూడా మనం చూస్తుంటాం. ఇదే రీతిలో మండలంలోని బొద్దుగొండ గ్రామంలో కూడా ఆ ప్రాంత యువకులు మృతి చెందిన వానరాల పట్ల తమ మానవత్వాన్ని ప్రదర్శించి వాటికి అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన గురువారం జరిగింది. గ్రామానికి చెందిన గణేష్ యువసేనకు చెందిన యువకులు గురువారం ఉదయం వాకింగ్ చేస్తున్న సమయంలో రోడ్డుపై రెండు వానరాలు మృతి చెంది పడి ఉండడం గమనించారు. వాటిని వారు అలాగే వదిలేయకుండా వానర కళేబరాలను ట్రాక్టర్‌లో గ్రామ శివారులోని మైదాన ప్రాంతానికి తరలించి అక్కడ వాటిని ఖననం చేసారు. యువసేన ప్రతినిధి సతీష్ సూచన మేరకు యూత్ సభ్యులు సాయి, భరత్, వేణు, సిద్దార్థతో పాటు పలువురు యువకులు ఈ అంత్యక్రియలు నిర్వహించిన వారిలో ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన గుండ్లకర్తి సర్పంచ్.

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 25, ప్రభాత వార్త:*



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థిగా మండలంలోని గుండ్లకర్తి గ్రామానికి చెందిన లింగంపెల్లి సంజీవ రావు విజయం సాధించగా గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర ఎన్నికల్లో గెలుపొందిన వార్డ్ సబ్యులను, సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకోసం కృషి చేసిన పార్టీ నాయకులను అయన అబినందిచారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ప్రతి ఎన్నికల్లో గెలుపు దిశగా పనిచేయాలని పార్టీ నాయకులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యేని కలిసిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ గూడేపు విజయ వేణుమాధవ్, వార్డ్ సభ్యులు కోరికల తిరుపతి, చెలిక సురేష్, మాజీ సర్పంచులు కోరికల తిరుపతి, గూడెపు శ్రీనివాస్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ జయంతి వేడుకలు

*టేకుమట్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త=*

టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. టేకుమట్ల, అంకుషాపూర్, ఏం పేడు, దుద్యాల, కుందన పల్లి గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏం పేడు చర్చిలో పాస్టర్ మాడుగుల రాజ్ కుమార్, శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏంపేడు గ్రామ సర్పంచ్ ఇసంపల్లి హారిక హాజరై కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్ మాడుగుల రాజకుమార్ ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు మాడుగుల శైలజ, స్వర్ణలత, అడ్డూరి సమ్మయ్య, పైడి, తదితరులు పాల్గొన్నారు.



## నిధుల వరద..అభివృద్ధి పథంలో కాటారం...

### -రూ.209 కోట్లతో కాటారం దశ మారుతోంది...!

### -కాటారంలో కాంగ్రెస్ నాయకుల విజయోత్సవం

### -కృతజ్ఞతగా శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

*కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీ రాభిషేకం చేసిన కాంగ్రేస్ పార్టీ నాయకులుఈ రోజు కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద దామెరకుంట మానేరు వాగుపై 203 కోట్లు, కాటారం రోడ్డు నుండి సబ్ స్టేషన్‌పల్లి వయా దుబ్బగూడెం రోడ్డు నిర్మాణం కొరకు 3 కోట్లు, సుబ్బయ్యపల్లి నుండి ప్రతాపగిరి వరకు 3.50 కోట్ల నిధులు మంజూరు చేపించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ..కాటారం మండలాన్ని అభివృద్ధి దిశగా అడుగులు వేపిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుకి కాటారం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కాటారం మండలాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచ్‌లు, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## నెట్ బాల్ క్రీడోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

*కేసముద్రం, డిసెంబర్ 25, ప్రభాతవా*

క్తేసముద్రంలో జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీనియర్, ఫాస్ట్ ఫైవ్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ క్రీడలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటలు ద్వారా



ఆరోగ్యవంతమైన జీవితాన్ని తయారు చేసుకోవచ్చని అన్నారు. ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఆటలు బాగా అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల రాబోయే రోజుల్లో క్రీడలకు మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా నెట్బాల్ ను ఎంతగానో ఈ ప్రాంతంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందరి సహాయ సహకారాలతో మరిన్ని క్రీడలను ముందుకు తీసుకెళ్తామని, ఈ రాష్ట్రస్థాయి క్రీడలలో 27 జిల్లాల నుండి స్త్రీ పురుషుల విభాగంలో 800 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ రాష్ట్ర అధ్యక్షులు విక్రమ్ ఆదిత్య రెడ్డి ప్రధాన కార్యదర్శి శిరీష రాణి, ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి, అల్లం నాగేశ్వరరావు, దశ్రు నాయక్, అంబటి మహేందర్రెడ్డి బండారి వెంకన్న, కదిరే సురేందర్ నెట్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, సహాయ కార్యదర్శి సిహెచ్ ఎలేందర్, పిడి కొప్పుల శంకర్ పాల్గొన్నారు.

## గూడూరులో వాజ్‌పేయ్ జయంతి

*గూడూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

భారత మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయ్ 101వ జయంతి వేడుకలను బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లోని బిజెపి జెండా గద్దె వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జెండా ఎగురవేసిన బిజెపి శ్రేణులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లుతో పాటు మాజీ సర్పంచ్ మోతీలాల్, నాయకులు మేర్గు మల్లయ్య, చెల్పూరు శ్రీశైలం, పడాల నాగరాజు, మెరెడ్డి సురేందర్, సమ్మెట సుధాకర్, బత్తుల లక్ష్మణ్, గుగులోతు వినోదసురేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి పాటుపడుతా

-రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-రుక్మయ్య(సురేష్)

-అట్టహాసంగా సర్పంచ్‌గా బాధ్యతల స్వీకరణ

-పంచాయతీలో ప్రత్యేక పూజల నిర్వహణ



కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడుతానని రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-రుక్మయ్య(సురేష్) తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వారికి అట్టహాసంగా ఈనెల 22 సోమవారం ప్రత్యేక అధికారులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది, స్థానిక పెద్దల సమక్షంలో బాధ్యతలు చేపట్టినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రేగులగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధికై నిరంతరం పాటుపడుతానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గం సమిష్టి నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. కాగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి, మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్‌రావులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొలారావు వెంకటస్వామి, పాలకవర్గ సభ్యులు, రేగులగూడెం మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లమారి రమేష్, పిల్లమారి నరేష్, గంధం బాలరాజు, తూటి నారాయణ, అన్నవేన భీమరాజు, కాల్వపెల్లి గట్టయ్య, దావు రాజేందర్ రెడ్డి, నూకల సారయ్య, అన్నవేన సమ్మయ్య, తూటి మనోహర్, మాచర్ల రవీందర్, కాల్వపెల్లి బుచ్చయ్య, తూటి సారయ్య తదితరులు ఉన్నారు.



## ప్రతాపగిరి రోడ్డుకు కల సాకారం

-ఉమ్మడి జీపి అభివృద్ధిలో మరో ముందడుగు...

-చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి

-మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం..

-పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

-హర్షం వ్యక్తం చేసిన ఉమ్మడి చిదినేపల్లి ప్రజలు..

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



కాటారం మండలంలోని చిదినేపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీలో సుబ్బయ్యపల్లి నుండి ప్రతాపగిరికి బీటీ రోడ్ మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రికి, ఐటీ మినిస్టర్ శ్రీధర్‌బాబుకి క్షీరాభిషేకం నిర్వహించడం జరిగిందని చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కుర్రాళ్ల రాజయ్య, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ మహేష్ రవీందర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, ప్రతాపగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు కష్టానికి చెల్లుచీటి...

-పలిమెల బీటి రోడ్డుకు భారీగా నిధులు..

-మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం

మహదేవపూర్(పలిమెల), డిసెంబర్ 25, ప్రభాతవార్త



గోదావరి రహదారికి భారీగా నిధులు మంజూరు చేసిన ఐటి మినిస్టర్ శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలను గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పలిమేల రైతులు, గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాల పాటు గోదావరి రహదారి మీదుగా పని నిమిత్తం ఈ రహదారి గుండానే ప్రయాణం సాగిస్తూ వుంటారన్నారు. ఈ క్రమంలో ఈ రహదారి వెంట పోవాలి అంటే ఇబ్బందులు పడేవారని, వర్షాకాలం వస్తే చాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు ప్రయాణం సాగించేవారన్నారు. ఈ సందర్భంగా పలిమేల గ్రామస్థులకి గోదావరి రహదారి కల కొద్ది రోజులలో నెరవేరనుందని పలిమేల ఆర్‌డబ్ల్యుఎస్ రోడ్డు నుండి గోదావరి వరకు,"రెండు కోట్ల ఇరువై నాలుగు లక్షల" రూపాయలతో బిటి రోడ్డు మంజూరు చేయించి నందుకు తెలంగాణ రాష్ట్ర ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి, టిపిసిసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, సీనియర్ నాయకులు జవ్వాజి తిరుపతి, ఉప సర్పంచ్ దందేర కామేశ్వరి-సురేష్ ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెబోయిన వెంకటస్వామి, కుమ్మరి అంజయ్య, జనగామ లక్ష్మయ్య, బడిస్ సరయ్య, దాసరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మొగుళ్లపల్లి డిసెంబర్25, ప్రభాత వార్త:



మండలంలోని పాత ఇస్సి పేట, అకినపల్లి, ముల్కలపల్లి, కొర్కిశాల, మొగుళ్ల పల్లి. పెద్ద కోమటిపల్లి గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను గురువారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్దలతో చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఆయా గ్రామాల సర్పంచ్ లు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. వివిధ గ్రామాల్లోని చర్చిల్లో ఫాధర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

# నెరవేరిన దశాబ్దాల కల

-బెగులూరు-గోదావరి రహదారికి రూ.2.50కోట్లు మంజూరు..

-నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు..

-కట్కం అశోక్, ఆకుల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

మహదేవపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



గోదావరి రహదారికి భారీగా నిధులు మంజూరు చేసిన ఐటి మినిస్టర్ శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలను బెగులూరు గ్రామస్థులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగులూరు గ్రామానికి భారీగా నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బెగులూరు రైతులు, గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాల పాటు గోదావరి రహదారి మీదుగా పని నిమిత్తం ఈ రహదారి గుండానే ప్రయాణం సాగిస్తూ వుంటారని, ఈ క్రమంలో ఈ రహదారి వెంట పోవాలి అంటే ఇబ్బందులు పడేవారన్నారు. వర్షాకాలం వస్తే చాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతు ప్రయాణం సాగించేవారన్నారు. ఈ సందర్భంగా బెగుళూరు గ్రామస్థులకి గోదావరి రహదారి కల కొద్ది రోజులలో నెరవేరనుందని, బెగుళూరు ఎల్‌అండ్‌టీ రోడ్డు నుండి గోదావరి హనుమాన్ టెంపుల్ వరకు,"రెండు కోట్ల యాభై లక్షల" రూపాయిలతో బిటి రోడ్డు మంజూరు చేయించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి, టిపిసిసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్, గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ సదానంద వారి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షుడు ముల్కల పోచమల్లు, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా తిరుపతి, కాంగ్రెస్ నాయకులు చిప్ప జయంత్, వార్డు సభ్యులు ఆకుల రాము, పర్లరెడ్డి లక్ష్మి, పంతంగి శ్రీను, దోమల రాజేష్, గ్రామ పెద్దలు రమణయ్య, మాజీ సర్పంచ్ కొయ్యల పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ కారు తిరుపతి, మనిపెల్లి రాజయ్య, మంద లచ్చయ్య, ముత్యాల పాపయ్య, ముత్యాల మల్లగౌడ్, దారం రమేష్, పంతంగి చెంద్రం, డాక్టర్ రమేష్, గాయ సంతోష్, ఆకుల శ్రీధర్, పోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సైన్స్ సమ్మేళనానికి ప్రభాకర్ రెడ్డి, మద్క మధు

-సైన్స్ సమ్మేళనానికి ఎంపికైన టీచర్లపై అభినందనల జల్లు

-నేటి నుండి తిరుపతిలో జరుగనున్న విజ్ఞాన సమ్మేళనం

-హర్షం వ్యక్తం చేసిన మండల విద్యాధికారి ప్రకాష్ బాబు

మహదేవపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



భారతీయ విజ్ఞాన సమ్మేళనం 2025కు జిల్లా ఉపాధ్యాయులకు ఆహ్వానంఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నేటి నుండి 29 వరకు భారతీయ విజ్ఞాన పరంపర సమాజంలోకి తీసుకొని వెళ్లాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం-2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రానికి చెందిన బాలుర పాఠశాల సైన్స్ టీచర్ బి.ప్రభాకర్ రెడ్డి, బాలికల పాఠశాల సైన్స్ టీచర్ మద్క మధు ఆహ్వానించబడ్డారని గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ముద్రమళ్ల రాజేందర్ అనుమతితో భారతీయ విజ్ఞాన సమ్మేళనం-2025లో పాల్గొని బయోడైవర్సిటీ కన్జర్వేషన్(జీవ వైవిధ్యం సంరక్షణ) అనే అంశంపై ప్రభాకర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇవ్వను న్నారు. అదేవిధంగా మద్క మధు ఐబ్రోకోడింగ్ ఉపయోగాలు అనే అంశంపై తణ్మయి, స్నిగ్ధ అనే విద్యార్థులతో కలిసి పోస్టర్ ప్రెసెంటేషన్ చేయనున్నారు. జిల్లా తరుపున మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఆహ్వానించబడడం గర్వించదగ్గ విషయమని మండల విద్యాధికారి ప్రకాష్ బాబు, మహాదేవపూర్ ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సహచర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.